ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, మే 21, 2026 | సంపుటి - 22 | సంచిక 232 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## జిల్లాలకూ ఐటీ విస్తరణ

### బియాండ్ హైదరాబాద్ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి

- నగర పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

### డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ

- ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్

***ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. జామాబాద్, కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.***

**హైదరాబాద్,మే20(నినాదం):**

'బియాండ్ హైదరాబాద' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

▸▸తరువాయి 2లో..



---

## జగిత్యాల జిల్లాలో ఘోర విషాదం

- కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి
- మేడిపల్లి మండలం కొండపూర్‌లో ఘటన

**జగిత్యాల ప్రతినిధి మే 20 (నినాదం):**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండపూర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆటలాడుకుంటూ వెళ్లిన ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తు కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిదారక ఘటన మేడిపల్లి మండల పరిధిలోని కొండపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఒకేసారి ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో ఒకేసారి తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. కొండపూర్ గ్రామానికి చెందిన మనవిత్ (10), మనస్విని (9), షర్విండ్ (7) అనే ముగ్గురు చిన్నారులు ఆడుకోవడానికి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో గ్రామంలోని కోనేరు సమీపంలోకి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటి నుంచి బయటకు రాలేక ఊపిరాడక ముగ్గురూ నీటిలోనే ప్రాణాలు విడిచారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. చిన్నారులు కోనేరులో పడిపోయిన విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆ వెంటనే మేడిపల్లి పోలీసులు హుటాహుటిన స్పాట్‌కు చేరుకున్నారు. స్థానికుల సాయంతో కోనేరులో గాలించి చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. ముక్కుపచ్చలారని చిన్నారుల శవాలను చూసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అయితే, ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.



---

## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

### వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ

**న్యూఢిల్లీ, నినాదం:** కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు.



6

---



## టిడిపి మహానాడులో 19 తీర్మానాలు

### తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు

### కమిటీ సభ్యుడు సోమిరెడ్డి వెల్లడి

**అమరావతి, నినాదం:** రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వీటిలో తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు ఉంటాయన్నారు.

---



## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

### ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ

**హైదరాబాద్, నినాదం:** రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు.

▸▸తరువాయి 2లో

---

## సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

### పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,మే20(నినాదం):** భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావేశాలకు పుతిన్ హాజరవుతారని దక్షిణాఫ్రికాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి.

BRICS INDIA 2026

2 వివరాలు

---

## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

### యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం

**ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యుఎస్ దళాలు పాల్గొనకూడదని నిర్ణయం..**



---

## నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

- అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన
- పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

- మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సూచన
- కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు
- దిశానిర్దేశర చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

---

## నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

- విజయ్ మంత్రివర్గంలోకి ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- 59 ఏళ్ల తరవాత తమిళనాట అధికారంలోకి కాంగ్రెస్

2

## పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి పూర్తి కల్పితం

- మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని అభియోగం
- 8మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడి

**పాడేరు, నినాదం:** పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి పూర్తి కల్పితమని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బరార్ తెలిపారు. కల్పిత దాడి ఘటనలో 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఏ1 పాస్టర్ అభినయ్, ఏ2 బిల్లా కిరణ్, ఏ3 కె.బెన్హర్, ఏ4 భాను ప్రసాద్, దాడికి సహకరించిన వసంత కుమార్, ప్రేమ్‌కుమార్, సత్యరాజు, ఇంద్ర కుమార్‌పై కేసులు

---



## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

- సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం
- కేంద్ర మంత్రి నిర్మలను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

### గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

- బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు
- కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ

2

**న్యూఢిల్లీ,మే20(నినాదం):** విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

---

## కాళేశ్వర క్షేత్రానికి పుష్కర శోభ..

### భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి: సిఎం రేవంత్

- నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు
- తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి
- హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం

**హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి చేయనున్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరు కానున్నారు. భక్తులు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి.

7



---



## ఆసిఫాబాద్ గడ్డపై ఇందిరమ్మ పండుగ

- జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**కొమరంభీమ్ ఆసిఫాబాద్,మే20(నినాదం):**

బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు.

***తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్ఠాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు.***

2

# ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల ఆందోళన

**సకాలంలో కొనుగోళ్ల లేక రోజుకోచోట ధర్నాలు**

**ఆదిలాబాద్, నినాదం:**

గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతులను వరుస కష్టాలు వెంటాడుతూనే ఉ న్నాయి. యాసంగిలో పండిన జొన్నల కొనుగోళ్లను ప్రభుత్వం ఆలస్యంగా చేపట్టింది. దీంతో పక్షం రోజులుగా అమ్ముకునేందుకు అవకాశం లేకుండా పోయింది. పొ లాల్లోనే జొన్నలను నిల్వచేసి రాత్రి, పగ లు కాపల ఉంటున్నారు. అదిలాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన ఐదు రోజులవరకు కొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో వర్షానికి పంట తడిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు న మోదవుతుండగా ఎండలు మండిపోతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పంటను సేకరిస్తామని ప్రకటించిన అధికారులు కొనుగోళ్లను తరచూ వాయిదా వేస్తున్నారు. వా యిదా అనంతరం ఈ నెల 14న కొనుగోళ్లను ప్రారంభించిన పీఏసీఎస్ సిబ్బంది ఐదు రోజుల పాటు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ యార్డులో పంట నిల్వలు పేరుకపోవడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తామని విషయం చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు. సంచుల్లో నింపిన జొన్నలు లారీల్లో లోడ్ చేసిన తర్వాత వివరాల పత్రాలు ఇస్తామని అప్పటి వరకు ఉండాలని సూచిస్తున్నారు. దీంతో రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డులోని సంచుల వద్ద రాత్రి, పగలు కాపలా ఉంటున్నారు. రోజుకు ఎనిమిది లారీలు వస్తున్నాయని ఐదు వేల సంచులు మాత్రమే రవాణా చేస్తున్నారని రైతులు తెలిపారు. రెండు రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం ఉండడంతో ఎప్పుడు వర్షం పడుతుందో, పంట తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలోప్రజలంతాఅప్రమత్తంగాఉండాలనిముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగాఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆరఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరా పైప్రత్యేకశ్రద్ధవహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రులవరకువైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయంఅందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి పూర్తి కల్పితం**

నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్న అభియోగంపై కేసులు పెట్టినట్లు చెప్పారు. అభినయ్‌పై గతంలో వరకట్నం, యువతిని వేధించిన కేసులు ఉన్నాయని తెలిపారు.

## నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

**చెన్నై, నినాదం:**

దాదాపు 59 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు మంత్రివర్గంలోకి అడుగుపెడుతోంది. ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం గురువారం నాడు మంత్రివర్గ విస్తరణ సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి.విశ్వనాథన్ లు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలియజేశారు. 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదంతో పార్టీ ఎమ్మెల్యేలు అడ్వకేట్ రాజేష్ కుమార్, పి.విశ్వనాథ్‌లు విజయ్ సారథ్యంలోని తమిళనాడు క్యాబినెట్‌లో మంత్రులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇది మాకు ఒక చారిత్రక సందర్భం. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు క్యాబినెట్‌లో చేరుతోంది. ప్రభుత్వంలో చేరుతున్న మా ఎమ్మెల్యేలు ఇద్దరికీ అభినందనలు. తమిళనాడు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్దేశిరచిన సంక్షేమ, ప్రజానుకూల ప్రభుత్వ విజన్‌ను సాకారం చేస్తారని ఆశిస్తున్నాం' అని ఆ పోస్టులో కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలకు జూనియర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. సుదీర్ఘ కాలంగా డీఎంకేతో పొత్తు సాగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కాకుండా పరోక్షంగా మద్దతు కొనసాగస్తూ వచ్చింది. ఇటీవల ఎన్నికల అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో డీఎంకే పార్టీతో పొత్తుకు ఉద్వాసన చెప్పి విజయ్ టీవీకే ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆ పార్టీతో జతకట్టింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 118 స్థానాల్లో గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు 10 సీట్లు తగ్గడంతో పొత్తులకు తెరతీసింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయ□ఎంఎల్, వీసీకేలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో విజయ్ ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో తొమ్మిది మంది క్యాబినెట్‌లో చేరారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

హైదరాబాద్ : ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది. ఈ మేరకు మెడికల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తెలుగు రాష్ట□ల్లో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు.

# జిల్లాలకూ ఐటి విస్తరణ

ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్‌ జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట క్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన చేశారు. ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ఫ్యూర్ వాటర్ కాకుండా ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ప్లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ □టైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే 3 నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోడీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ య నివర్సిటీతో కంపెనీలు ఎంఓయ లు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో□ అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే 3 నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.



### నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులుకు సంబందించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చ□ర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ □టైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని.. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్లు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు. ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. 3 నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చ ర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పర్యాక రంగానికి ప్రోత్సాహం

**పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్**

**అమరావతి :**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని ప్రధాని కోరారని పేర్కొన్నారు. బుధవారం ఏపీ సచివాలయంలో మంత్రి కందుల దుర్గేశ్ వి□డియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయటదేశాలకు వేళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చుయిపోతుందని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు. ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. మహారాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామన్నారని తెలిపారు. టూర్ ఆపరేటర్‌లు సర్క్యూట్‌లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట□ర్చర్ డెవలెప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎసఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. శ్రీ దేస్ ఇన్ తిరుపతి వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. ఈ క్యాంపెయిన్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సర్వీసులు వినియోగించుకుంటామని అన్నారు. ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీకి అన్నిరకాల కనెక్టివిటీలు ఉన్నాయని ప్రస్తావించారు. భద్రతా ప్రమాణాలను టూరిజంలో పెంచడానికి టాప్ ప్రయార్టీ ఇచ్చామని తెలిపారు. సర్వీసెస్ ఫెసిలిటీస్ ఇచ్చే వారి విషయంలో ఆధునికీకరిస్తున్నామని అన్నారు. రెండేళ్లతో పోలిస్తే పరిస్థితులు చాలావరకూ మెరుగయ్యాయని తెలిపారు. అన్ని స్టేక్ హోల్డర్‌లతో కలిసి స్పెషల్ ప్యాకెజీలు ఎంతో ఉపయోగ పడతాయని వివరించారు. పర్యటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా టూరిజం 17.75 శాతం వృద్ధి చెందిందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎక్సిటింగ్విషర్, ఎ న్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.

## సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

జిన్‌పింగ్ కూడా ఈ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. 2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ బోర్డర్ వద్ద ఉద్రికతల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమావేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.

## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

**వాషింగ్టన్, నినాదం:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్లెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత ఓటింగ్ లభించలేదు. డెమోక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యుఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో తెలిపారు. దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది. ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు. ఓటింగ్ సందర్భంగా డెమోక్రటిక్ సెనెట్ చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలపై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. 'ఈ అధ్యక్షుడు నిండుగా తూటాలున్న తుపాకీతో ఆడుకుంటున్న చిన్నపిల్లాడిలా ఉన్నాడు' అని వ్యాఖ్యానించారు. అమెరికా` ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026`28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్టా□నిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వలకు అదనపు స్థలాలు

**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

నిర్మల్ : నిర్మల్ జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే గోదాములకు తరలించాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అదనంగా ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు సమకూర్చుకోవాలన్నారు. నిరంతరాయంగా తరలింపునకు అనుగుణంగా తగినన్ని లారీలు, హమాలీలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేశ్, డీఆర్డీవో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇకపోతే నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా శ్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.

# విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025`26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014`2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రావి ణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

### గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

**కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ**

బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారత దేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటించాలి

**పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్**
**సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి**
**సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి**
**డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్**
**హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ పరికరాలతో తనిఖీ చేయాలి**
**సిబ్బందికి పిప్పర్ స్ప్రే అందుబాటులో ఉంచాలి**
**సిబ్బందికి అత్యవసర శిక్షణ ఇవ్వాలి**
**పాత ఉద్యోగులపై ప్రత్యేక నిఘా పెట్టాలి**
**అవాంఛనీయ సంఘటనలు జరిగితే పోలీసులకు తక్షణమే ఫిర్యాదు చేయాలి**



**సిద్ధిపేట / బ్యూరో, నినాదం :** పట్టణంలోని జ్యువెలరీ షాపుల యజమానులు, వ్యాపార సంస్థల సిబ్బందితో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈ నెల 19 న పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఒక ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2013' పై అందరికీ అవగాహన కల్పించారు. ప్రతి వ్యాపార సంస్థ చట్టం ప్రకారం భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. జ్యువెలరీ షాపుల ప్రధాన రహదారి, ఎంట్రన్స్ (ప్రవేశ ద్వారం), ఎగ్జిట్ (ద్వారం) స్పష్టంగా కనిపించేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కెమెరాల రికార్డింగ్ కనీసం 60 రోజుల బ్యాకప్ కలిగి ఉండాలన్నారు. సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్ సెటప్ బయటి వ్యక్తులకు కనిపించేలా కాకుండా, అత్యంత సురక్షితమైన రహస్య ప్రదేశంలో ఉంచాలన్నారు. ప్రతి జ్యువెలరీ షాప్ ముందు తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని సూచించారు. షాపుల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ పరికరాలను ఉంచి, వచ్చే వారిని తనిఖీ చేయాలన్నారు. సంస్థ లోపల, భవనం చుట్టుపక్కల అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేలా తగినన్ని సీసీ కెమెరాలను అమర్చినచో ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితుల కదలికలను సులభంగా గుర్తించవచ్చున్నారు. షాపుల యజమానులు తమ సంస్థలలో క్రమం తప్పకుండా సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్ ఎంత బలంగా ఉందో తనిఖీ చేసుకోవాలన్నారు. పక్క బిల్డింగ్‌లతో ఉమ్మడి గోడలు లేదా షాపులోకి రావడానికి ఇతర మార్గాలు ఏవైనా ఉంటే వాటి భద్రతను సరిచూసుకోవాలన్నారు. ఆధునిక డిజిటల్ యుగంలో ప్రతి జ్యువెలరీ షాపులోనూ అడ్వాన్స్‌డ్ డిజిటల్ అలారం సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సంస్థకు సంబంధించిన అన్ని రహస్యాలు, లోగుట్లు తెలిసిన పాత ఉద్యోగుల కదలికలపై యజమానులు ఎల్లప్పుడూ నిఘా ఉంచాలన్నారు. షాపుల్లో ఎలాంటి అవాంఛనీయ లేదా అనుమానాస్పద సంఘటనలు జరిగినా పోలీసులకు ఫిర్యాదు చేయడంలో ఏమాత్రం ఆలస్యం చేయకూడదన్నారు. అత్యవసర సమయాల్లో సిబ్బంది వెంటనే స్పందించేందుకు వీలుగా.. డైల్ 100, స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్, స్థానిక ఎస్ హెచ్ ఓ నంబర్లను షాపులో అందరికీ కనిపించేలా ప్రదర్శించాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు అలారం సిస్టమ్‌ను ఎలా ఆపరేట్ చేయాలి, తోటి సిబ్బందిని ఎలా అలర్ట్ చేయాలి, పోలీసులకు సమాచారం ఎలా అందించాలనే విషయాలపై ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. కస్టమర్లు షాపులోకి ప్రవేశించినప్పటి నుండి వస్తువులు కొనుగోలు చేసే వరకు వారి ప్రతి కదలికను, ప్రతి ఒక్కరిని సిబ్బంది నిశితంగా గమనిస్తూ ఉండాలన్నారు. ప్రతి జ్యువెలరీ షాపులో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఫైర్ సేఫ్టీ ఆడిట్ (అగ్నిమాపక తనిఖీలు) నిర్వహించుకోవాలని సీపీ సూచించారు. షాపులలో ఫైర్ ఎక్స్‌టింగిషర్లను (అగ్నిమాపక పరికరాలను) అందుబాటులో ఉంచాలన్నారు. అంతేకాకుండా, షాపుల్లో దొంగతనాలు లేదా దోపిడీ యత్నాలు జరిగినప్పుడు నిందితులను ప్రతిఘటించేందుకు వీలుగా సిబ్బందికి పిప్పర్ స్ప్రే అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ , ట్రైనీ ఐపిఎస్ అధికారి ఆయేషా ఫాతిమా , అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్ , ఎసిపిలు , ఇన్స్పెక్టర్లు, సిద్దిపేట పట్టణ జ్యువెలరీ యాజమాన్యం, షాపుల యజమానులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పటాన్‌చెరు తొంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహణ




**సంగారెడ్డి బ్యూరో, మే 20 (నినాదం):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాల్లో టూరిజం వారోత్సవం సందర్భంగా బుధ వారం పటాన్‌చెరు తొంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, విద్యార్థులు, యువత, మున్సిపల్ అధికారులు, టూరిజం శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చారిత్రక, సాంస్కృతిక వారసత్వ కట్టడాలను పరిరక్షించ డం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పటాన్‌చెరు తొంబ్స్ ప్రాంత చరిత్రకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని, యువతలో వారసత్వ సంపదపై అవగాహన పెంపొందించేందుకు హెరిటేజ్ వాక్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. టూరిజం వీక్‌లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, యువత చరిత్రను తెలుసుకొని వారసత్వ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి

**జిల్లాలో టీజేఏను బలోపేతం చేయాలి**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖలీల్ అహ్మద్**
**జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి**
**యూనియన్ బలోపేతానికి మెంబర్షిప్ కార్యక్రమం మే 31వరకు**
**(టి జె ఏ) జిల్లా కమిటీ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు మాహ్మద్ సిద్ధిక్ అహ్మద్**



**సంగారెడ్డి బ్యూరో, మే 20 ( నినాదం ):** అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, జిల్లాలో టీజేఏ యూనియన్ను బలోపేతం చేయాలని, అందుకే జిల్లాలో యూనియన్ బలోపేతానికి మెంబర్షిప్ కార్యక్రమం ఈనెల 31 వం కు నిర్వహించడం జరుగుతుందనితెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ( టి జె ఏ ) యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖలీల్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ సిద్ధిక్అహ్మద్ లు అన్నారు. బుధవారం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల మంజీరా హోటల్ లో టీజేఏ జిల్లా కమిటీ సమావేశంను దేవరంపల్లి అశోక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై జిల్లా కమిటీని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో యూనియన్ బలోపేతనికి కృషి చేయాలన్నారు. చిన్న పత్రికలకు చిన్న చూపు చూడకుండా అర్హతను బట్టి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుకు అన్యాయం జరగకుండా యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని వారు గుర్తు చేశారు. ఎవ్వరికి ఎప్పుడు అవసరం పడిన యూనియన్ నాయకులు అందుబాటులో ఉంటారని వారు గుర్తు చేశారు. అనంతరం యూనియన్ లో నూతనంగా చేరిన జర్నలిస్ట్ లకు మెంబర్షిప్పు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చేతుల మీదుగాఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి మహ్మద్ ముజాహిద్, జిల్లా కోశాధికారి ఖలీల్, సీనియర్లు జర్నలిస్ట్ అశోక్ బాబు, జి దశరత్,జిల్లా జర్నలిస్ట్ లు ఇందూరి కృష్ణ, ఎం. చంద్ర రెడ్డి, రామకృష్ణ, ఇ.భాస్కర్, సంతోష్ పాల్గొన్నారు.

# కుల గణనపై సుప్రీంకోర్టు వైఖరి సామాజిక న్యాయానికి కొత్త దిశ : గుజ్జ సత్యం

**కుల గణనపై సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్.. సామాజిక న్యాయ పోరాటానికి భారీ ఊతం**
**దేశంలో బీసీల అసలు జనాభా, ప్రాతినిధ్యం, హక్కులపై స్పష్టత రావాల్సిన సమయం ఆసన్నమైంది**



**ఎల్ బినగర్, నినాదం:** కుల గణన ప్రక్రియకు అడ్డంకిగా మారిన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించడం దేశ రాజకీయ–సామాజిక చరిత్రలో అత్యంత కీలక పరిణామమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం పేర్కొన్నారు. బుధవారం కొత్తపేట లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీలు, వెనుకబడిన వర్గాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అంశానికి న్యాయవ్యవస్థ నుంచి సానుకూల సంకేతాలు రావడం సామాజిక న్యాయ పోరాటానికి గొప్ప బలమని అన్నారు.గత కొన్ని రోజులుగా కుల గణనపై దేశవ్యాప్తంగా చర్చలు వేడెక్కిన నేపథ్యంలో, కొందరు వర్గాలు దీన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నాయని గుజ్జ సత్యం విమర్శించారు. దేశంలో సామాజిక అసమానతలపై సరైన గణాంకాలు లేకుండానే దశాబ్దాలుగా విధానాలు రూపొందించడం వల్ల అనేక వర్గాలు తమ హక్కులకు దూరమయ్యా యని అన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా 2027 సాధారణ జనగణన రెండో దశలో కుల గణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొంటూ, ఆ ప్రక్రియను వివాదాస్పదం చేసే ప్రయత్నాలు ఆగాలని సూచించారు. గతంలో జరిగిన సామాజిక--ఆర్థిక కుల సర్వే వివరాలను పూర్తి స్థాయిలో వినియోగించక పోవడం వల్ల దేశం విలువైన సమాచారాన్ని కోల్పోయిందని గుర్తుచేశారు. ఇటీవల అనేక రాష్ట్రాలు కుల సర్వేల దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టమైన విధానంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు, సముచిత ప్రాతినిధ్యం, సంక్షేమ ప్రయోజనాలు అందాలంటే వాస్తవ జనాభా ఆధారిత ప్రణాళికలు అవసరమని చెప్పారు.కుల గణన సమాజాన్ని విభజించే ప్రక్రియ కాదని, అది దేశ సామాజిక నిర్మాణానికి అద్దం పట్టే ప్రజాస్వామ్య ప్రక్రియ అని గుజ్జ సత్యం స్పష్టం చేశారు. వాస్తవాలు బయటకు వస్తేనే సమాన అవకాశాలు, వనరుల సమన్యాయం, రాజకీయ భాగస్వామ్యం సాధ్యమవుతాయని అన్నారు.అదేవిధంగా, కుల గణన అంశాన్ని రాజకీయ పార్టీల ఎన్నికల నినాదాలకే పరిమితం చేయకుండా, పారదర్శకతతో అమలు చేసే బాధ్యత కేంద్రం మరియు రాష్ట్రాలపై ఉందన్నారు. కుల గణన ఫలితాలు ప్రజలకు అందుబాటులో ఉంచి, వాటి ఆధారంగా సంక్షేమ విధానాలను రూపొందించాలన్నారు. చివరగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల వాస్తవ పరిస్థితులను వెలికితీసే దిశగా సుప్రీంకోర్టు తాజా వైఖరి దేశాన్ని మరింత సమానత్వం వైపు నడిపించే అడుగుగా నిలుస్తుందని గుజ్జ సత్యం అభిప్రాయపడ్డారు.

# కొల్చారంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**వివిధ గ్రామాలను సందర్శించి, రైతులకు తగు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు**





**కొల్చారం మే20( నినాదం) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమని కూల్చారం మండలంలోని తుక్కాపూర్, యనగండ్ల, అంసానిపల్లి మొదలగు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. వ్యవసాయ విశ్వావిద్యాలయానికి చెందిన రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ఐతీ. పి. సతీష్, బి సవిత, ఎం ప్రమీల, కే సురేష్ లు వివిధ పంటలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు. ముక్యంగా వరిలో నరుమాడిలో యాజమాన్యం, నీటి యాజమాన్యం గురించి వివరిస్తూ వ్యవసాయ విశ్వావిద్యాలం వారు రూపొందించిన సన్న రకాలు అయిన KNM-1638,RNR-15048,HMT-SONA, WGL-42,WGL-962JGL-1798,వంటి సన్న విత్తనాలు పందించవల సిందిగా సూచించారు పత్తి మరియు మొక్కజొన్న పంటలలో వచ్చే కలుపు మరియు చీడపిడాల గురించి వివరిస్తూ పంట మార్పిడి పద్ధతిని విద్దిగా పాటించాలని సూచించారు. అలాగే జీవనియంత్రనా పద్ధతులను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత డాక్టర్ సిహెచ్ రమ్యశ్రీ పంటల ఖర్చులు తాగించేందుకు రైతులు సంయుక్తంగా ఉండి సాగు బడి మార్కెటింగ్ కలిసికట్టుగా చేయాలనీ కోరారు పంట దిగుబడి మాత్రమే కాకుండా నేల తల్లి నాటి ఆరోగ్యని కూడా పెంపొందించ మని కోరారు.అలాగే కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత డాక్టర్ ప్రతాప్ రెడ్డి గారు సమతుల్య ఎరువుల వినియోగం యూరియా డి ఏ పీ , కాంప్లెక్స్ ఎరువులు ఎలా వాడాలి ఏ దశలో ఎంత మొత్తదు లో వేయాలో సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ , రైతులు, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమా రి, విస్తరణాధికారి రోజా, రాజశేఖర్ గౌడ్, అంబిక పాల్గొన్నారు.

# ఏకలవ్య పల్లె మీద 25 సంవత్సరాల కల నెరవేరింది



**వెల్దుర్తి, మే 20 (నినాదం):** బుధవారం నాడు మాసాయిపేట మండల కేంద్రంలో ఉన్న శ్రీనివాస్ నగర్ కాలనీ 10, వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎరుకల సత్తయ్య సొంత నిధులతో పనులు చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బోరు వేయించి, మోటార్ దింపినాడు అని అన్నారు అదేవిధంగా ఎరుకల పల్లె కాలనీవాసులు సంతోషంతో ఆనందంతో సత్తయ్యను కొనియాడుతున్నారు పూర్వం నుండి నీళ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఇప్పటితో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి, సహాయంతో బిక్షపతి అండగా ఉండడంతో ఈ పనులు ముందుకు జరిగినాయి అని కాంగ్రెస్ పార్టీ 10వ వార్డులో కార్యకర్త సత్తయ్య కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి కృషితో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్ వీరన్న గారి రెడ్డి, ఉప సర్పంచ్ పసుల వెంకటేశం, తో పాటు ఎరుకల సత్తయ్య చేతుల మీదుగా పూజలు నిర్వహించారు అనంతరం టెంకాయలు కొట్టి, బోరు, మోటర్, ప్రారంభించారు.

## కంచి పీఠాధిపతి చేతుల మీదుగా సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం

**దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**



**మహాదేవపూర్ మే20 (నినాదం):** నేటి నుండి జూన్ 1 వరకు పవిత్ర పుణ్యక్షేత్ర మైన కాళేశ్వరం లో జరిగే సరస్వతి అంత్య పుష్కరాలను కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి చేతుల మీదుగా ప్రారంభించి నట్లు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. బుధవారం దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు గోవిందా హరి లతో కలిసి సరస్వతి ఘాట్, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న గోదావరి సంఘం ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో జరిగే ఈ పుష్కర స్నానాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసిందని, అంత్యపుష్కరాల మొదటి రోజైన గురువారం కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పవిత్ర పుష్కర స్నానాన్ని ఆచరించి వేడుకలను శాస్త్రోక్తకంగా ప్రారంభిస్తారని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు వసతి, త్రాగునీరు, గాట్ల వద్ద రక్షణ చర్యలతో పాటు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె వివరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో భక్తులను అలరించేందుకు అద్భుతమైన ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు, ప్రతిరోజు సాయంత్రం కాశీ పండితుల సరస్వతి నది హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు. ఈ 12 రోజులపాటు జరిగే పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పుష్కర శ్రమలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకొని పునీతులు కావాలని ఆమె భక్తులకు పిలుపునిచ్చారు.

# సర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

**రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి, మే20(నినాదం):** ఎస్ఐఆర్ (Special Intensive Revision) ప్రక్రియను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఆదర్శవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వ హించిన సమావేశంలో మాట్లాడుతూ 2002 నాటి ఓటరు జాబితా ఆధారంగా ప్రస్తుతం ఆ ఓటర్ల పరిస్థితి, 2002 తర్వాత కొత్తగా జాబితాలో చేరిన వారి అంశాలను పరిశీలిస్తూ 2026 ఓటరు మ్యాపింగ్ చేపట్టాలని తెలిపారు. ఇప్పటివరకు 80.65 శాతం ప్రక్రియ పూర్తయిందని, తక్కిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుమారు 10 శాతం మంది వచ్చిన వారి వివరాలను సేకరించి ధృవీకరణ చేపడతామని చెప్పారు. ఈ ప్రక్రియ కై 1575 మంది బీఎల్ఓలను నియమించామని, అన్ని రాజకీయ పార్టీల నుండి బీఎల్ఏలుగా ప్రతినిధులను నియమించాలని, వారి వివరాలను వీలైనంత త్వరగా అందిస్తే మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ 2 ఫారాలు అందజేస్తామని, ఓటర్లు ఒక దానిని పూరించి సమర్పించాలని చెప్పారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాల్లో అవకాశం కల్పించామని వివరించారు. ఓటరు గుర్తింపు కోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డబుల్ ఓట్లు లేకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, మార్పులు అవసరమైతే ఫారం--8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 01-10-2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే యువత ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన కలెక్టర్, త్వరలో బిఎల్ఓలు మరియు బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారిని ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి ముంతాజ్ ఎంఐఎం నుండి రజియోద్దీన్, బిఆర్ఎస్ పార్టీ నుండి పంకజ్ యాదవ్, బిజెపి తరఫున లింగస్వామి, టిడిపి మల్లికార్జున్, బహుజన సమాజ్ పార్టీ రవికుమార్, యాదగిరి ,సిపిఎం నుండి నర్సిరెడ్డి ఆఫ్ పార్టీ అన్సారి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, మే 20 (నినాదం) :** ఈ నెల 22వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జిల్లా స్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై జెడ్పి సీఈవో యాదయ్య తో కలిసి జిల్లా అధికారులతో తన చాంబర్లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఈ నెల 22 న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఐడీఓసీ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలతో పాంప్లెట్లు సిద్ధం చేసేందుకు సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ హరికృష్ణ, డిఎల్పిఓ రఘునాథ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు

## పర్యాటకశాఖ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన**



**వనపర్తి ప్రతినిధి, మే 20 (నినాదం) :** పర్యాటక రంగంపై ఆసక్తి ఉన్న యువత టూరిస్ట్ గైడ్‌లుగా మారేందుకు తెలంగాణ హెరిటేజ్, పర్యాటక శాఖ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్లో తెలంగాణ ప్రభుత్వ హెరిటేజ్ శాఖ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన యువతకు టూరిస్ట్ గైడ్‌గా అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన టూరిస్ట్ గైడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాంతాల గురించి పర్యాటకులకు సమగ్ర సమాచారం అందించేందుకు శిక్షణ పొందిన టూరిస్ట్ గైడ్లు అవసరమని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు తెలంగాణ వారసత్వ సంపదను ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పర్యాటక రంగంపై ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని టూరిస్ట్ గైడ్‌లుగా అవకాశాన్ని పొందవచ్చని కలెక్టర్ సూచించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, వారసత్వ కట్టడాలు, దేవాలయాలు, ప్రకృతి సోయగాలపై అవగాహన కలిగిన యువత పర్యాటకులకు మార్గదర్శకులుగా సేవలందించవచ్చన్నారు. ఆసక్తి గల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధీర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# దుబ్బాకలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**దుబ్బాక మే 20 (నినాదం) :** దుబ్బాక నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సుమారు 108 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మొత్తం రూ.26 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు వైద్య చికిత్సల కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. అవసరమైన సమయంలో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, పేదల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం

## మే 21...దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం మే 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వ హిస్తారు.1991, మే 21న తమిళనాడు రాష్ట్రంలోని పెరంబుదూర్ ఎన్నికల ప్రచారంలో ఎల్.టి.టి.ఇ. తీవ్రవాదులు జరిపిన అమానుష దాడిలో రాజీవ్ గాంధీ బలి అయినారు. రాజీవ్ గాంధీ హత్య గావించ బడిన నాటి నుండి మే 21 తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించ బడింది. స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా జరుప బడుతుంది. తీవ్రవాద చర్యలు రూపుమాపి, దేశ ప్రజలు సహజీవనంతో మెలగాలన్నది ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం. తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్న భావాన్ని ప్రజల్లో కల్పించేందుకు వివిధ కార్య క్రమాలు నిర్వహిస్తారు.**

40 ఏళ్ల వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అప్పట్లో చిన్న వయస్కు లైన నేతల్లో ఒకరు. రాజీవ్‌గాంధీ 1944లో ఆగస్ట్ 20న ముంబైలో జన్మించారు. భారత దేశం స్వాతంత్ర్యం సాధించే నాటికి ఆయన తాత ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమే. ఆయన తల్లిదండ్రులు ఇందిరా ఫిరోజ్ లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షుని గానూ ఆయన బాధ్యతలు చేపట్టారు.

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మే 20 మధ్యాహ్న సమయంలో బయలు దేరి భువనేశ్వర్ మీదుగా, ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజక వర్గాలలో పర్యటించారు. లభ్య మవుతున్న సమాచారం ఆధారంగా...రాజీవ్ పర్యటనకు వినియోగిస్తున్న విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినప్పటికి చివరికి మర మత్తులు చేయించి సాయంత్రం 6.30కి వైజాగ్ నుంచి బయలుదేరి చెన్నె చేరుకొని, సాయంత్రం 8.30ని, లకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మరకతం చంద్రశేఖర్ తో కలసి గ్రాండ్ వెస్ట్రన్ ట్రంక్ (GWT) రోడ్డు ఆలయ ప్రాంగణములో ఉన్న సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

భారీగా వచ్చిన జనాన్ని నివారించే చర్యలు చేపట్టి, కేంద్ర, రాష్ట్ర భద్రతా బలగాలు కొందరు వి.ఐ.పి లను మాత్రమే కట్టుదిట్టమైన భద్రత ద్వారా ఆయన్ని కలవటానికి అనుమతించారు. అయినప్పటికి రాజీవ్ గాంధీ ఉన్న వేదిక పైకి అనుమతి పొందిన వారితో పాటుగా థాను, శివరాజన్, హరిబాబులు ( ముఖ్యమైన ముద్దాయిలు గుర్తించ బడ్డారు) కూడా వెళ్ళారు. థాను అనే ఒక యువతి ఒక గంధపు మాల తీసుకుని రాజీవ్‌గాంధీ వైపు మళ్లింది. ఆమె ఆయన పాదాలను తాకేందుకు వంగగానే..తన నడుముకు ఉన్న ఆర్డీఎక్స్ అనూహ్యంగా ప్రయో గించింది. చెవులు పగిలిపోయేలా ఒక పేలుడు సంభవించింది. అలా రాజీవ్ గాంధీ హతమార్చ బడ్డారు. ఎల్‌టీటీఈకి చెందిన ఆత్మాహుతి దళం బాధ్యులు నళిని, శ్రీలంక జాతీయుడైన ఆమె భర్త మురుగన్ ఎల్‌టీటీఈ ఉగ్రవాదులతో కలిసి రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నారు. మే 21న రాత్రి పది గంటల ప్రాంతంలో ఈ హత్య జరిగింది. ఆ భయంకర పేలుడు జరిగిన సమయంలో తమిళనాడు కాంగ్రెస్ నేతలు మూపనార్, జయంతి నటరాజన్, రామమూర్తి అక్కడే ఉన్నారు. దట్టమైన పొగలు కమ్ముకోవ డంతో రాజీవ్‌గాంధీని వెతకడం ప్రారంభిం చారు. అప్పటి ఆయన శరీరంలో ఒక భాగం, సగం తల కనిపించింది. ఆయన కపాలం ముక్కలై పోయింది. దాని నుంచి బయటి కొచ్చిన మెదడు, ఆయన సెక్యూరిటీ అధికారి పీకే గుప్తా కాళ్లపై పడి ఉంది. పేలుడు జరిగిన సమయంలో రాజీవ్‌తో పాటు పలువురి శరీరాలు ముక్కలు ముక్కలుగా ఎగిరి పడ్డాయి. కాగా, రాజీవ్ గాంధీని చూసేందుకు సభా స్థలికి వచ్చిన జనాల్లో చాలా మంది నల్లటి మాంసపు ముద్దల్లా మారిపోయారు. ఆ రోజు అందరి శరీరాలు ముక్కలు ముక్కలుగా మారిపో యాయి. రాజీవ్ సెక్యూరిటీ అధికారి ప్రదీప్ గుప్తా కొంత సేపు ప్రాణాలతో బతికినా తర్వాత ప్రాణాలు కోల్పోయాడు. తర్వాత రాజీవ్ గాంధీ శరీరం కనిపించింది. ఆయన లోటో బూట్లు, తెగిపడిన చేయి, దానికి ఉండే వాచ్‌లను చూసి అవి రాజీవ్ గాంధీయేనని నిర్ధారించారు.

రాజీవ్ హత్య జరిగిన రోజు 10 గంటల 25 నిమిషాలకు ఢిల్లీలో రాజీవ్ నివాసం 10 జనపథ్ లో అప్పటికే సోనియా, ప్రియాంక కూడా నిద్రకు ఉపక్రమించారు. అయితే రాజీవ్‌గాంధీ ప్రైవేటు సెక్రటరీ జార్జ్‌కు ఓ ఫోన్ వచ్చింది. రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారనే వార్త తెలి యగానే ఇంటి లోపలికి పరుగెత్తి సోనియా గాంధీకి తెలియ జేయడంతో ఆమె వెంటనే ఒక్క సారిగా షాక్‌కు గురయ్యారు. నోటి మాట రాలేదు.

ఈ దుర్ఘటనలో సుమారు 14 మంది హతులై నారు. ఈ హత్యకు ప్రధాన సూత్రధారి తెన్మోజి రాజరత్నం. ఈమె థానుగా పిలువ బడింది. ఈ హత్యోదంతానికి శ్రీలంక లోని లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్.టి.టి.ఈ) సంస్థ ప్రధాన కారకులు. కేసు విచారణ కోసం సీఆర్పీ ఎఫ్ ఐజీ డాక్టర్ డీఆర్ కార్తికేయన్ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు.

ఈ కమిటి... హరిబాబు (ముద్దాయిలలో ఒకడు) తీసిన ఫొటోల ఆధారంగా విచారణ ప్రారంభించింది. ఈ దర్యాప్తు బృంద విచారణ ప్రకారం ఈ హత్యలో భాగస్వామ్యులు అందరు ఎల్.టి.టి.ఇ. కి చెందిన వారుగా గుర్తించింది. తర్వాత కొన్ని నెలల్లోనే ఈ హత్యారోపణలతో ఎల్.టి.టి.ఇ.కి చెందిన ఏడుగురిని అరెస్ట్ చేశారు. ముఖ్య ముద్దాయిలు శివరాజన్, శుభలను వీరు ప్రాణాలతో పట్టుకొన లేక పోయారు. ప్రధాన నిందితుడు శివరాజన్, ఆయన సహచరులు అరెస్ట్ కావడానికి ముందు సైనైడ్ తీసుకున్నారు.

కార్తికేయన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిట్ హత్య జరిగిన ఏడాదిన్నర తర్వాత నివేదిక సమ ర్పించారు. 500 వీడియో క్యాసెట్లు, లక్ష ఫోటో గ్రాఫులను పరిశీలించి, వేలాదిమంది సాక్షుల్లో 1044 మంది సాక్షుల వాంగ్మూ లాలను ఉదహ రిస్తూ, 10వేల పేజీల వాంగ్మూలాలు, 1477 వస్తువులు, సాక్షులను కోర్టు ముందుంచి నివేదిక సమర్పించింది.



ఈ కేసును సుప్రీం కోర్ట్ ధర్మాసనం న్యాయ మూర్తులు కె.పిథమస్, ది.పి.వాధ్వా, సయ్యద్ షా మొహమ్మద్ ఖ్వాద్రిల ఆధ్వర్యంలో నాలుగు మాసాలు చర్చ అనంతరం 1995 మే 5 న తుది తీర్పుగా కొందరు ముద్దాయిలకు ఉరి శిక్ష, మరి కొందరిని జీవిత ఖైదు విధించారు.

రాజీవ్ గాంధీ హత్య కేసులో మొదట 26 మందికి మరణ శిక్ష విధించారు. తర్వాత వీరిలో ఏడుగురే దోషులుగా మిగిలారు. నళినికి, మరో ముగ్గురికి మరణ దండన పడింది. రాబర్ట్ ప్యాస్, జయకుమార్, రవిచంద్రన్‌లకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. 2000వ సంవత్స రంలో నళిని మరణ శిక్షను జీవిత ఖైదుగా మార్చడం, మరణ శిక్ష పడిన మరో ముగ్గురికి 2014లో శిక్షను తగ్గించి, యావజ్జీవ కారాగారం విధించడం క్రమానుగతంగా జరిగాయి.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీంకోర్టు తన అధికారాలను వినియోగిస్తూ 2022 మే 18న పేరరివాళన్ విడుదలకు ఆదేశాలు జారీ చేసింది. కేసులోని మిగతా దోషులు నళిని శ్రీహరన్, ఆర్పీ రవిచంద్రన్, శంతన్, మురుగన్, రాబర్ట్ పయాస్, జయకు మార్ లను కూడా నవంబర్ లో రిలీజ్ చేయా ల్సిందేనని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో వారంతా విడుదల అయ్యారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండి పెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

## వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ

**న్యూఢిల్లీ, నినాదం:**



కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమ□ర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయ మని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెను కబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

# టిడిపి మహానాడులో 19 తీర్మానాలు

## తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు
## తీర్మానాల కమిటీ సభ్యుడు సోమిరెడ్డి వెల్లడి

**అమరావతి, నినాదం:**

రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వీటిలో తెలం గాణకు సంబంధించి రెండు తీర్మానాలు ఉంటాయన్నారు. తొలిసారిగా అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణ యాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు. ఈ మేరకు మిగతావి ఏపీకి సంబం ధించిన తీర్మానాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీపై విమర్శలు గుప్పించారు సోమిరెడ్డి. గత రెండేళ్లుగా ఏపీలో పౌరులందరూ స్వేచ్ఛగా జీవి స్తున్నారని ఆయన పేర్కొన్నారు. విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొని యాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు. నెల్లూరులో మహానాడు నిర్వ హించలేకపోయామనే బాధ ఉన్నప్పటికీ.. పొదుపు చర్యల కోసం హైబ్రిడ్ విధానం తప్పలేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

## నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు

వరంగల్ : సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. బుధవారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్య పుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. రోజుకు ఒక స్వామీజీ స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజులు.. 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతి రోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. లాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించారు.

# ట్రంప్ అధికారాలకు కత్తెర

సంపాదకీయం

ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయి స్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కల వరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితేపశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసు కున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2`3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్య మవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహారశైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధ్యానం ఇస్తోంది. అమెరికా`ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధిం చడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రవి నియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యుఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఇరాన్‌పై అమెరికా`ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ రిఫైనరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వన్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.



# తెలుగు సంస్కృతిని పరిరక్షించాలి

## మే 21...ప్రపంచ సాంస్కృతిక దినోత్సవం




ఒక సమాజం యొక్క సంపూర్ణ జీవన విధానమే ఆ సమాజపు సంస్కృతి. సంస్కృతి అంటే సంస్కరించి నది అని అర్థం. ఆ సమాజంలో పాటించే ఆచారాలు, పద్ధతులు, సంప్రదాయాలు, వస్త్రధారణ, భాష, మతం, ఆటలు, విశ్వాసాలు, కళలు, జీవన విధానం, అన్నీ సంస్కృతిలోని భాగాలే.

తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు వేలాది ఏళ్ల చరిత్ర ఉంది. ప్రాచీన అర్ష విద్యా సభ్యతా సంస్కృ తులకు ఆలవాలమైన భారతావనిలో

తెలుగు సంస్కృతికి విడదీయరానిది బంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు సంస్కృతిలో భాగమై నానాటికీ అనాదరణకు గురవుతున్న తెలుగు భాష పునర్ వైభవానికి కృషి సల్పాల్సిన సమయం ఆసన్నమైంది. విదేశాల్లో తెలుగు వికాసా నికి ఎనలేని కృషి జరుగుతుంటే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనుమరుగయ్యే ప్రమాదంలో పడింది.

బతుకు తెరువు కోసం ఆంధ్ర ప్రాంతం నుంచి మారిషస్ కు వెళ్ళిన వ్యవ సాయ కూలీలు 185 సంవత్స రాలుగా తమ మాతృభాష అయిన తెలుగు భాషను పరిరక్షిస్తూనే ఉన్నారు. 12.5 లక్షలకు పైగా జనాభాలో లక్ష మందికి పైగా తెలుగు వాళ్లు ఉండగా... తమ వారసులకు, భావితరాల వారికి, తెలుగు భాషలో సాధికారిక కతను సాధించి పెట్టేందుకు కృత నిశ్చయంతో, తెలుగు భాషా మాధ్య మంలో పాఠశాలలు నిర్వహింప చేసుకుంటూ తమ పిల్లల్ని తమ మాతృభాషలోనే చదివించడం గొప్పలలో కెల్లా గొప్ప. అక్కడ తెలుగు వారికోసం చాలా సంస్థలు ఉన్నాయి. ఉత్సవాల్లో అందరూ తెలుగులోనే మాట్లాడే ప్రయత్నం చేస్తారు. మారిషస్ అధికారిక టీవీ చానెల్లో కూడా వారానికి ఒక తెలుగు సినిమా వేస్తారు. డీడీ యాదగిరి చానెల్ మారిషస్‌లో వస్తుంది.

ప్రాథమిక స్థాయి నుంచి విశ్వ విద్యాలయ స్థాయి వరకూ తెలుగు నేర్చుకునే అవకాశాలు ఉన్నాయి. మారిషస్ యూనివర్శిటీలో తెలుగులో డిప్లొమా, డిగ్రీ కోర్సులు ఉన్నాయి. అంతే కాకుండా, మారిషస్ తెలుగు మహా సభ, తెలుగు సాంస్కృతిక కళా నిలయం, తెలుగు సాంస్కృతిక నిలయం, తెలుగు భాషా సంఘం వంటి సంస్థలు అక్కడ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాయి.

ఆస్ట్రేలియాలో తెలుగు భాషా వికాసం కోసం చాలాకాలంగా అనేక సాహిత్య, సాంస్కృతిక సంస్థలు కృషి చేస్తూ భావి తరాలకు బాటలు వేస్తున్నాయి. 'తెలుగుమల్లి' సాహిత్య మాసపత్రిక, 'భువన విజయం' వంటి సాంస్కృతిక సంస్థలు ఈ క్రమంలో తెలుగు ప్రజల అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయి.

తెలుగు భాషకు ఆస్ట్రేలియాలో అరుదైన గౌరవం లభించింది. అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక ఆదేశాలిచ్చింది. దీంతో ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో ఇకపై పన్నెండో తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలిగింది. ఇందుకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్, సిడ్నీ, విక్టోరియా, న్యూసౌత్‌వేల్స్, క్వీన్స్‌లాండ్, సౌత్ ఆస్ట్రేలియా మొదలైన రాష్ట్రాల్లోని తెలుగు వారి పిల్లలకు ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు తెలుగు ఐచ్ఛికంగా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో చదువుకొనే అవకాశం కలగనుంది. ఆస్ట్రేలియా "తెలుగు సమాఖ్య, తెలుగుమల్లి, భువనవిజయం" వంటి సాంస్కృతిక సంస్థలు,16 ఏళ్లు కృషి చేసి విజయం సాధించాయి.

అమెరికాలో మన తెలుగు భాషకు గౌరవం దక్కింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో ప్రజలకు సమాచారం అందించేందుకు అధికారిక భాషగా తెలుగు భాషను గుర్తించింది. యూ ఎస్ ఆధారిత ఇమ్మిగ్రేషన్ స్టడీస్ ఇటీవలి అధ్యయనం తెలుగును యుఎస్ లో వేగంగా అభివృద్ధి చెందుతున్న భాషగా చూపిస్తుంది, ఇది గత ఏడు సంవత్సరాలలో 86% పెరిగింది. 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 3 న జరగగా, ఆ ఎన్నికల్లో ఓటరు బ్యాలెట్ పేపర్‌లోని అధికారిక భాషల జాబితాలో తెలుగు భాష కూడా చేర్చారు. 2024లోనూ అదే సంప్రదాయాన్ని పాటించారు.

ఇటీవలే సద్గురు ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్, వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, సాంస్కృతిక కళాసారథి సింగపూర్ సంయుక్త ఆధ్వర్యంలో తానా, వంగూరి ఫౌండేషన్, యునైటెడ్ కింగ్డమ్ తెలుగు అసోసియేషన్, సీపీ బ్రౌన్ తెలుగు సమాఖ్య (లండన్), దక్షిణాఫ్రికా తెలుగు సాహిత్య వేదిక, తెలుగు మల్లి ఆస్ట్రేలియా, తెలుగు అసోసియే షన్ సిడ్నీ, న్యూజిలాండ్ తెలుగు అసోసియేషన్, హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య, వేగేశ్న ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వహణలో కళాప్రపూర్ణ, పద్మ భూషణ్, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత దేవు లపల్లి కృష్ణశాస్త్రి 123వ జయంతి సందర్భంగా 'మొట్టమొదటి ప్రపంచ సంగీత సాహిత్య సమ్మేళనం' అత్యంత వైభవంగా నిర్వహించారు. 2020 నవంబర్ 1 ఆదివారం రోజున 12 గంట లపాటు నిర్విరామంగా ఈ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించ బడింది. అంతేకాదు...మొ ట్టమొదటి ప్రపంచ సంగీత సాహిత్య సమ్మేళనం' కార్యక్రమానికి.. 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్'లో గౌరవ స్థానం దక్కింది. 12 గంటల ఈ నిర్విరామ సంగీత కార్యక్రమాన్ని వేలాది మంది వీక్షించి, ఆనందించడం సంగీత చరిత్రలో ఒక చెరిగి పోని సంఘటన.

ఇదివరలో, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారం దరితో కలిసి ఒక ఫెస్టివల్ జరపాలనే ఆలోచనతో సౌందర్య లహరి పేరిట అమెరికా జయహో భారతీయం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సారెడ్డి నిశ్చయించి, తానా సంస్థ మహిళా కోఆర్డినేటర్ తూనుగుంట్ల శిరీష, జిజ్ఞాస అధినేత భార్గవ్ సాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ మాజీ సంచాలకులు డాక్టర్ డి విజయభాస్కర్, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు లతో సంప్రదించి సౌందర్యల హరి కార్యక్రమాన్ని ప్రపంచ తెలుగు సాంస్కృతిక మహోత్సవంగా మార్చి ప్రణాళిక రూపొందించారు.

– ప్రపంచ తెలుగు సాంస్కృతి మహోత్సవంలో దాదాపు 45 దేశాల నుంచి 64 తెలుగు సంఘాలు ఒకే తాటి పైకి వచ్చాయి. తెలుగు చరిత్ర లో కనీవినీ ఎరుగని రికార్డ్ అది. జయహో భారతీయం– భార తదేశం, జిజ్ఞాస – భారతదేశం తెలుగు అసోసియే షన్ ఆఫ్ నార్త్ అమెరికా, ఆంధ్ర ప్రదేశ్ అసోసియే షన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, ఫ్రాన్స్ తెలుగు అసోసియే షన్, సౌత్ ఆఫ్రికా తెలుగు కమ్యూనిటీ, జర్మనీ తెలుగు అసోసియేషన్, సింగపూర్ తెలుగు సమాజం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్, బహరేన్ తెలుగు కళాపరిషత్, తెలుగు వెలుగు జర్మనీ, డెన్మార్క్ తెలుగు అసోసియేషన్, తెలుగుఅ సోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా, సింగపూర్ తెలుగు కమిటీ, చైనా తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ కెన్ బెర్రా, కామన్ అసోసియేషన్ ఆఫ్ చైనా, యునైటెడ్ తెలుగు అసోసియేషన్ ఫోరమ్ – కువైట్, తెలుగు కళా సమితి కువైట్, ఆస్ట్రేలియా తెలుగు సమితి, ఆస్ట్రేలియా తెలంగాణ స్టేట్ అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సిడ్నీ, సౌదీ తెలుగు అసోసియే షన్, సౌత్‌ఆఫ్రికా తెలుగు కమ్యూనిటీ, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, తెలుగు కల్చరల్ సొసైటీ నార్త్రెన్–ఐర్లాండ్, తెలుగు కళా సమితి బహ రెయిన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఇజ్లాండ్ – న్యూజి ల్యాండ్, తెలుగు బ్యాత్మెంటిన్ క్లబ్ ఆఫ్ కాంటెంబరి – న్యూజి ల్యాండ్, తెలుగు కళా సమితి – ఓమాన్, దుబాయ్ తెలుగు అసోసియేషన్, ఖత్తర్ తెలుగు అసోసియేషన్, నార్వే తెలుగు అసోసియే షన్, అమెరికా తెలుగు మహిళ సంఘం లతో పాటు ఆయా ఆయా దేశాలలో వివిధ రాష్ట్రాల తెలుగు అసోసియేషన్స్ భాగస్వామ్యం అయ్యాయి.

తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరి చారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరం గజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలు గులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు.

ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది.

తెలుగు ప్రజలు తమ మాతృభాషను కాపాడు కుంటూ ప్రపంచమంతా విస్తరించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడేవారు 15 కోట్ల దాకా ఉంటారని ఒక అంచనా. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 9 కోట్ల మంది (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే ఎక్కువగా) తెలుగు మాట్లాడేవారు ఉన్నారు.

వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగ లిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. అజంతాలతో ఉండటం వలన ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని సంబోధించబడిన, అద్భుత భాష అంతరించి పోకుండా మరల జవసత్వాలని అందించా ల్సిన అవసరం అనివార్యంగా ఉంది.



# మహిళల్లో హార్మోన్ల సమస్యలా? చెక్ పెట్టండిలా..

నేటి తరుణంలో హార్మోన్ల అసమతుల్యతతో బాధపడే మహిళల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మారిన జీవన విధానం,ఆహారపు అలవాట్లే ఈ సమస్యకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. అయితే హార్మోన్ల అసమతుల్యత సమస్యలు ఎదుర్కొంటున్న చాలా మంది మహిళలు నేరుగా సప్లిమెంట్స్ లేదా హార్మోన్ బ్యాలెన్సింగ్ ఉత్పత్తులవైపు వెళ్లిపోతుంటారు. శరీరం ముందుగా సిద్ధంగా లేకపోతే అలాంటి ప్రయత్నాలు ప్రయోజనం ఇవ్వకపోగా సమస్యలను మరింత పెంచే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈస్ట్రోజెన్ అధిక స్థాయిలకు సంబంధించిన లక్షణాలను తగ్గించాలంటే ముందుగా కాలేయం (లివర్) పనితీరును మెరుగుపరచడం చాలా అవసరమని వారు సూచిస్తున్నారు. శరీరంలో ఈస్ట్రోజెన్‌ను ప్రాసెస్ చేసి బయటకు పంపే ప్రధాన బాధ్యత లివర్‌దే. మొదట లివర్ ఈస్ట్రోజెన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది. తరువాత దానిని శరీరం నుంచి బయటకు వెళ్లేలా ప్యాక్ చేస్తుంది. ఈ ప్రక్రియ మందగిస్తే ఈస్ట్రోజెన్ పూర్తిగా బయటకు వెళ్లకుండా మళ్లీ శరీరంలోనే తిరుగుతుందని, దీనినే ఈస్ట్రోజెన్ డామినెన్స్ అంటారని నిపుణులు వివరిస్తున్నారు.

**ఫైబర్ సమృద్ధిగా అవసరం..**

ఈ పరిస్థితిని సరిచేయడానికి ముందుగా గట్ హెల్త్‌పై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. రోజుకు 25 నుంచి 35 గ్రాముల ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను మెరుగుపరచవచ్చని చెబుతున్నారు. ఇందుకు అరటి పండ్లు, మునగ ఆకులు, మెంతులు, అవిసె గింజలు వంటి ఆహారాలు ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. అయితే శరీరం ఎంతవరకు ఫైబర్‌ను తట్టుకోగలదో దాన్ని బట్టి మోతాదును నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు. అలాగే పెరుగు, కాంజీ, ఇంట్లో తయారుచేసిన పచ్చళ్ళ వంటి ఫెర్మెంటెడ్ ఫుడ్స్ కూడా గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. గట్ ఆరోగ్యం మెరుగైన తర్వాత లివర్‌కు అవసరమైన పోషకాలను అందించడం ముఖ్యం. గుడ్లు, షిటాకే మష్రూమ్స్‌లో ఉండే కొలిన్ లివర్ పనితీరుకు సహాయపడుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతిస్తాయి. ఆకుకూరలు, ఉడికించిన పప్పుల్లో ఉండే సహజ ఫోలేట్ కూడా ఉపయోగకరమని పేర్కొంటున్నారు. సన్‌ఫ్లవర్ గింజల్లో ఉండే విటమిన్ బి6 కూడా హార్మోన్ల సమతుల్యతకు తోడ్పడుతుందని చెబుతున్నారు.

**ఈస్ట్రోజెన్ ను మళ్లీ శోషించకూడదు..**

అంతేకాకుండా శరీరంలో ఈస్ట్రోజెన్ మళ్లీ శోషించబడకుండా అడ్డుకోవడం కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. నారింజ, యాపిల్ వంటి పండ్లలో ఉండే గ్లూకారిక్ యాసిడ్ ఈ ప్రక్రియలో సహాయపడుతుందని వెల్లడిస్తున్నారు. ఇది గట్‌లో ఉండే కొన్ని ఎంజైమ్స్‌ను అడ్డుకొని ఈస్ట్రోజెన్ మళ్లీ శరీరంలోకి వెళ్లకుండా సహాయపడుతుందని వివరిస్తున్నారు. ఇక ఈ అన్ని దశలను పాటించిన తరువాతే DIM సప్లిమెంట్స్ గురించి ఆలోచించాలని సూచిస్తున్నారు. DIM అనేది బ్రోకోలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి క్రూసిఫెరస్ కూరగాయల్లో ఉండే సంయోగం నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థం. ఇది ఈస్ట్రోజెన్‌ను సురక్షిత మార్గంలో విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది.

# కాళేశ్వర క్షేత్రానికి పుష్కర శోభ...

- నేటి నుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు షురూ
- భక్తుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక ఏర్పాట్లు
- ఆహ్లాద వాతావరణం కల్పించేలా భారీ సెట్టింగ్‌లు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం








**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహదేవపూర్, (నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలో దక్షిణ కాశి శైవ క్షేత్రంగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్రం సరస్వతి అంత్యపుష్కరాలకు ముస్తాబైంది అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా కాళేశ్వరంలో అంత్య పుష్కరాల కోసం ప్రభుత్వం సకల ఏర్పాట్లు చేస్తుంది. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా జిల్లా యంత్రాంగం మొత్తం కాళేశ్వరంలో తిష్ట వేసి భక్తులకు సేవ చేయడానికి సర్వం సిద్ధమైంది . దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకేపాన వట్టంపై శివుడు యముడు ఉండటం ఈ క్షేత్ర ప్రత్యేకత. త్రివేణి సంగమం గోదావరి ప్రాణహిత సరస్వతి సంగమాలతో కాళేశ్వరం పేరుగాంచింది.

**కాళేశ్వరానికి పుష్కర శోభ..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కర శుభ సంతరించుకుంది. నేటి నుండి జరిగే పుష్కరాలకు వచ్చే భక్తులకు అధికార యంత్రం సకల సౌకర్యాలు ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సైతం పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకూడదని అధికార యంత్రం వారికి ఆదేశాలు జారీ చేసింది. నేడు జరిగే సరస్వతి అంత్యపుష్కరాలలో కాశీ స్వామీజీ మొదటి స్నానం సరస్వతి నదిలో ఆచరించి అంత్యపుష్కరాలను ప్రారంభించనున్నారు. దీంతో ఆది పుష్కరం మొదలు అంత్యపుష్కరాలలో ఈ 12 రోజులు 12 మంది స్వాములు పుష్కర స్నానం, పలు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులతో కాళేశ్వరం కళకళలాడనుంది.

**బాహుబలి సెట్టింగ్‌లు...**

సరస్వతీ అంత్యపుష్కరాలకు వచ్చే భక్తులకు ఆహ్లాదం పంచేలా ప్రభుత్వం, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పుష్కరాలలో వచ్చే భక్తులకు ఆకట్టుకుని ఆహ్లాద పరిచేందుకు బాహుబలి సెట్టింగ్, టెంట్ సిటీ, మ్యూజియం లాంటి ప్రత్యేకతలను కాళేశ్వరంలో ఏర్పాటు చేశారు.

**ఆకర్షణగా నిలిచే గంగా హారతి..**

సరస్వతీ అంత్యపుష్కరాల నేపథ్యంలో అంధ్యాతం కమణీయం రమణీయంగానే కార్యక్రమాలు ఉంటాయి. ఈ పుష్కరాలలో గంగా హారతి ప్రత్యేకమని చెప్పచ్చు. కాశీ నుంచి వచ్చిన పండితులు సుమారు 45 నిమిషాల పాటు గంగాకు హారతి ఇవ్వటం ప్రత్యేక ఆకర్షణ నిలుస్తుంది. మహహారతిని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలిరానున్నారు.





## రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి..

సరస్వతీ అంత్యపుష్కరాల నేపథ్యంలో ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్నాయి. అత్యధికంగా ప్రైవేటు వాహనాల్లోనే భక్తులు పుష్కరాలకు వస్తుంటారు. ఈ క్రమంలో రహదారుల భద్రతపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. జిల్లా పోలీసు యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా వన్వే ట్రాఫిక్ ద్వారా 250 ఎకరాలలో పార్కింగ్, 2500 మంది పోలీస్ సిబ్బందితో నిరంతరం సీసీ కెమెరాలు ద్వారా మానిటరింగ్ చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.




## లాభాల్లో ముగిసిన మార్కెట్ సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో కోలుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో ఓ దశలో 600కు పైగా పాయింట్ల నష్టాలను చవిచూసిన నిఫ్టీ లాభాల్లో ముగియడం గమనార్హం. ఆసియా మార్కెట్‌లు చాలా వరకు నష్టాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్‌లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 74,806.49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,200.85) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,529.41 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివర్లో కోలుకుని 117.54 పాయింట్ల లాభంతో 75,318.39 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 41 పాయింట్ల లాభంతో 23,659 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 96.83గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, ఎటెర్నల్, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 109 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4491 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్ రద్దు




మహారాష్ట్రకు చెందిన సహకార బ్యాంకింగ్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సామాన్య డిపాజిటర్ల ప్రయోజనాలే పరమావధిగా పనిచేసే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), నిబంధనలు ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు చేపడుతోంది. మహారాష్ట్ర, ఫాల్టాన్‌కు చెందిన 'యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్' లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు ఆర్‌బీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మంగళవారం పని వేళలు ముగిసినప్పటి నుంచి ఈ బ్యాంక్ ఎలాంటి బ్యాంకింగ్ కార్యకలాపాలు (డిపాజిట్లు స్వీకరించడం, రుణాల చెల్లింపులు వంటివి) నిర్వహించకూడదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

**లైసెన్స్ రద్దుకు కారణాలు**

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లోని కీలక నిబంధనలను పాటించడంలో యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ పూర్తిగా విఫలమైందని ఆర్‌బీఐ పేర్కొంది. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాంక్ వద్ద ప్రస్తుతం ఉన్న ఆర్థిక వనరులు, సంపాదన సామర్థ్యం దాని ప్రస్తుత డిపాజిటర్లకు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేయడానికి సరిపోవు. బ్యాంక్ భవిష్యత్తులో లాభాల్లోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఇలాంటి స్థితిలో ఈ బ్యాంకును ఇంకా కొనసాగనిస్తే అది సామాన్య డిపాజిటర్ల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని ఆర్‌బీఐ చెప్పింది.

బ్యాంకును శాశ్వతంగా మూసివేయడానికి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే బ్యాంకు ఆస్తుల అమ్మకం, బాధ్యతల నిర్వహణ కోసం ఒక సమర్థవంతమైన 'లిక్విడేటర్'(ఒక సంస్థ పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయి మూతపడే స్థితికి చేరినప్పుడు దాని లిక్విడేషన్ ప్రక్రియను నిర్వహించడానికి ప్రభుత్వం లేదా కోర్టు నియమించే ఒక అధికారిక వ్యక్తి)ను నియమించాలని మహారాష్ట్ర సహకార కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్‌ను ఆర్‌బీఐ కోరింది.

**డిపాజిటర్లకు లభించే రక్షణ ఎంత?**

బ్యాంక్ లైసెన్స్ రద్దు అయినప్పటికీ డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్‌బీఐ భరోసా ఇచ్చింది. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) చట్టం ప్రకారం ప్రతి డిపాజిటర్‌కు రక్షణ లభిస్తుంది. లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రతి డిపాజిటర్ తన డిపాజిట్ మొత్తానికి గానూ గరిష్టంగా రూ.5,00,000 వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తాన్ని పొందేందుకు చట్టబద్ధమైన అర్హత కలిగి ఉంటారు.

# హెచ్‌డీఎఫ్‌సీ ఉద్యోగులకు వారంలో రెండు రోజుల వర్క్ ఫ్రమ్ హోం




అంతర్జాతీయ ముడి చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ.. పొదుపు మంత్రం పాటించాలని, కార్పొరేట్ సంస్థలు వర్క్ ఫ్రం హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ ఆ దిశగా అడుగులు వేస్తోంది. కస్టమర్లతో నేరుగా సంబంధం లేని వ్యాపార, కార్పొరేట్ బ్యాంకింగ్‌లకు సంబంధించిన ఉద్యోగులకు వారంలో రెండు రోజులు వర్క్ ఫ్రం హోం ప్రకటించింది . ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని, నెల రోజుల పాటు ప్రయోగాత్మకంగా పరిశీలిస్తామని వెల్లడించింది. ఆ తర్వాత సంస్థ పనితీరును సమీక్షించి ఈ విధానం ముమ్మందు కొనసాగించాలా? లేదా? అనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. బ్యాంకులో అంతర్గత విభాగాలైన ట్రెజరీ ఆపరేషన్స్, బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ బ్యాంకింగ్, హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్, ఫైనాన్స్ అకౌంట్స్ వంటి ఉద్యోగులకు మాత్రమే ఈ వర్క్ ఫ్రం హోం వర్తిస్తుంది. బ్యాంకు కస్టమర్లతో నేరుగా సంబంధం ఉండే ఉద్యోగుల విధులు యథావిధిగా కొనసాగుతాయని హెచ్‌డీఎఫ్‌సీ తెలిపింది. వర్క్ ఫ్రం హోం వల్ల వినియోగదారులకు బ్యాంకు సేవల్లో ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొంది.

### రూపాయి విలువ రోజురోజుకూ క్షీణిస్తున్న వేళ

# ఆర్‌బీఐ కీలక నిర్ణయం

దేశీయ కరెన్సీ రూపాయి విలువ రోజురోజుకూ క్షీణిస్తున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలోకి నగదు లభ్యతను పెంచేందుకు 5 బిలియన్ డాలర్ల విలువైన డాలరు-రూపాయి బై, సెల్ స్వాప్ వేలాన్ని చేపట్టనుంది. మే 26న ఈ వేలం ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో రూపాయి విలువ పతనమవుతున్న నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత, మారుతున్న పరిస్థితుల్లో సమీక్షించాక మూడేళ్ల కాలపరిమితితో యూఎస్‌డీ/ఐఎన్‌ఆర్ బై/ సెల్ స్వాప్ వేలాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆర్‌బీఐ తన సర్క్యులర్‌లో పేర్కొంది.

**ఏమిటీ స్వాప్?**

మార్కెట్‌లో నగదు లభ్యతను పెంచేందుకు ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు బై/సెల్ స్వాప్ విధానాన్ని అనుసరిస్తుంటుంది. ఈ విధానంలో వాణిజ్య బ్యాంకులు తమ వద్ద ఉన్న డాలర్లను ఆరబ◌ీఐకి విక్రయించి, దానికి సమానమైన రూపాయిలను పొందుతాయి. 3 ఏళ్ల గడువు ముగిసిన తర్వాత అదే మొత్తంలో డాలర్లను ముందే నిర్ణయించిన ప్రీమియం ధరతో తిరిగి కొనుగోలు చేయడానికి బ్యాంకులు ఒప్పందం చేసుకుంటాయి.



ఈ వేలం ద్వారా బ్యాంకుల వద్ద రూపాయిల లభ్యత పెరగడమే కాకుండా, విదేశీ మారక నిల్వలు బలోపేతం అయ్యి, రూపాయి పతనం ఆగుతుంది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితులు, ఇరాన్ యుద్ధ ప్రభావం, ముడిచమురు ధరల పెరుగుదల వల్ల రూపాయి విలువ రికార్డు స్థాయిలో బలహీనపడిన నేపథ్యంలో మరింత పడిపోకుండా ఈ స్వాప్ తోడ్పడుతుంది. కనీస బిడ్ సైజ్ 10 మిలియన్ డాలర్లుగా ఆర్‌బీఐ పేర్కొంది.



## ఆరు నెలల గరిష్టానికి నిరుద్యోగం

### ఏప్రిల్‌లో 5.2 శాతం గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుదల

న్యూఢిల్లీ: నిరుద్యోగం ఏప్రిల్‌లో స్వల్పంగా పెరిగింది. మార్చిలో ఉన్న 5.1 శాతం నుంచి 5.2 శాతానికి చేరింది. 2025 ఏప్రిల్‌లోనూ 5.1 శాతంగానే ఉండడం గమనార్హం. 15 ఏళ్ల వయసుకు మించి పనిచేసే జనాభాకు సంబంధించి పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వివరాలను కేంద్ర ప్రణాళిక, కార్యక్రమాల అమలు శాఖ శుక్రవారం విడుదల చేసింది. చివరిగా 2025 అక్టోబర్‌లోనూ 5.2 శాతం స్థాయిలో నిరుద్యోగం నమోదైంది. పట్టణాల్లో నిరుద్యోగం కాస్తంత దిగొచ్చింది. మార్చిలో ఉన్న 6.8 శాతం నుంచి ఏప్రిల్‌లో 6.6 శాతానికి తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు 4.3 శాతం నుంచి 4.6 శాతానికి పెరిగింది. 2025 ఏప్రిల్‌తో పోల్చితే మాత్రం గ్రామీణ, పట్టణ నిరుద్యోగంలో ఎలాంటి మార్పు లేకుండా స్థిరంగా ఉంది. పట్టణ పురుషుల్లో నిరుద్యోగం మార్చిలో 5 శాతంగా ఉంటే, ఏప్రిల్‌లో 5.1 శాతానికి చేరింది. గ్రామీణ పురుషుల్లో నిరుద్యోగం 4.7 శాతం నుంచి 4.4 శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా మహిళలకు సంబంధించి నిరుద్యోగ రేటు 5.3 శాతం నుంచి 5.4 శాతానికి పెరిగింది. గ్రామీణ మహిళల్లో 4.4 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గగా.. పట్టణ మహిళల్లోనూ 9 శాతం నుంచి 8.5 శాతానికి తగ్గుముఖం పట్టింది.

# గుడి బంగారం జోలికిపోం.. పసిడి నగదీకరణపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం

న్యూఢిల్లీ, దేశంలోని ఆలయాలకు చెందిన బంగారాన్ని నగదీకరించే యోచనేదీ లేదని కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఆలయ ట్రస్టులు లేదా మత సంబంధమైన సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉన్న పసిడి నిల్వలను కరిగించి మార్కెట్ వినియోగానికి తేనున్నారన్న సమాచారం అబద్ధమంటూ ఖండించింది. ఇవన్నీ వదంతులు, ఊహాగానాలేనని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఇదంతా తప్పుదోవపట్టించే సమాచారమేనని, నిరాధార వార్తలని తోసిపుచ్చింది. అలాగే ఆలయ శిఖరాలు, తలుపులు, ఇతరత్రా నిర్మాణాల్లో ఉన్నటువంటి పుత్తడిని 'భారతీయ వ్యూహాత్మక పసిడి నిల్వలు'గా చూస్తున్నామన్న దానిలోనూ నిజం లేదని వివరించింది. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రజలు నమ్మవద్దని, ప్రచారం కూడా చేయవద్దని ఈ సందర్భంగా విడుదలైన ప్రకటనలో ఆర్థిక మంత్రిత్వ శాఖ కోరింది. నిజానిజాలను పట్టించుకోకుండా అసత్య వార్తలను వ్యాప్తి చేయడం ద్వారా ప్రజల్లో అనవసరపు గందరగోళం, భయాందోళనలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించింది. కాబట్టి అధికారిక ప్రకటనలనే నమ్మాలని దేశ పౌరులకు విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాలు, అమలుపర్చే పథకాల వివరాలను పత్రికా ప్రకటనలు, మీడియా సమావేశాల ద్వారా తప్పక తెలియజేస్తామని వెల్లడించింది. ప్రభుత్వ వెబ్‌సైట్లలోనూ పొందుపరుస్తామని చెప్పింది.

**ఇదీ సంగతి..**

అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలను పరుగులు పెట్టిస్తున్న సంగతి విదితమే. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న నేపథ్యంలో అధిక ధరలు దేశంలోని విదేశీ మారకం (డాలర్ లేదా ఫారెక్స్) నిల్వలను కరిగించేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల హైదరాబాద్ సభలో పొదుపు చర్యలకు ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. అలాగే చమురు దిగుమతుల తర్వాత ఎక్కువగా దిగుమతి అవుతున్న బంగారం, వెండి దిగుమతులను తగ్గించాలన్న ఉద్దేశంతో పలు నిర్ణయాలూ తీసుకున్నది తెలిసిందే. సుంకాల పెంపు, దిగుమతులపై ఆంక్షలు వచ్చిపడ్డాయి. ఇందులో భాగంగానే దేశ ప్రజల దగ్గరున్న సుమారు 35 వేల టన్నుల బంగారాన్ని ప్రభావవంతమైన పసిడి నగదీకరణ పథకంతో మార్కెట్ వినియోగానికి తేవాలని మోదీ సర్కార్ ప్రయత్నిస్తున్నట్టు చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఆలయాల్లోని బంగారాన్నీ తీసుకుంటారన్న వార్తలు ఊపందుకున్నాయి. దీంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ పైవిధంగా స్పందించింది.



**పెరిగిన పుత్తడి**

గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు మళ్లీ ప్రియమయ్యాయి. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను అతి విలువైన లోహాల వైపు మళ్లించడంతో వీటి ధరలు దూసుకుపోయాయి.

## బొమ్మరం చౌరస్తా, జాతీయ రహదారి 44వ హైవేపై, రైతులు, మహిళలు, ధర్నా, రాస్తారోకో



**వెల్దుర్తి, మే 20 (నినాదం) :**వడ్లు కొనుగోలు చేయడం లేదని నిరసిస్తూ నాగసానిపల్లి, బొమ్మరం, మహిళలు వృద్దు లు పురుషులు అందరూ ఐక్యంతో కలిసి కదలి రావడంతో, చుట్టుపక్కల గ్రామాల నివ్వరు పోయారు. అదేవిధంగా రైతులు మహిళలు మధ్యాహ్నం బుధవారం జాతీ య రహదారి 44 హైవేపై ధర్నా రాస్తారో కో నిర్వహించారు. 20 రోజులుగా కేంద్రంలో వడ్లు కొనుగోళ్లు నిలిచిపోయా యని, తహశీల్దార్కు విన్నవించినా పట్టించుకోలేదని ఆగ్రహం చేశారు. అందుకు సమాజానికి తెలవడానికి రోడ్డుపైకి వచ్చామని అన్నారు. జాతీయ రహదారి పై తహశీల్దార్కు వ్యతిరేకంగా నినా దాలు ఎమ్మార్వో డౌన్ డౌన్, చేస్తూ రాస్తారోకో చేయడంతో వాహనాలు ఇరువైపులా కిలోమీటర్ల వరకు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు ఎస్సై చేతన్యకుమార్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని రైతులతో హామీ ఇచ్చి మాట్లాడి ధర్నా విరమింప జేశారు. అని అన్నారు కార్యక్రమంలో రెండు గ్రామాల రైతులు మహిళలు పాల్గొన్నారు.

## పేదలను అభాగ్యులను.. ఆదుకుంటేనే ఆత్మసంతృప్తి

### మానవసేవయే... మాధవుని సేవ : మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి



**జవహర్ నగర్, మే 20 (నినాదం):** మానవసేవే మాధవ సేవ అని పేదలను.. అభాగ్యులను ఆదుకుంటేనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని తద్వారా సమాజంలో గుర్తింపు వస్తుందని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ పుట్టినరోజు ను పురస్కరించుకొని బుధవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పేదలను పేదలను ఆదుకోవడంలోనే ఆత్మసంతృప్తి తద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. అనంతరం దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి మహేందర్ రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య, నాయకులు బాలరాజు పటేల్, సిద్దులు యాదవ్, నవీన్ గౌడ్, సతీష్, ప్రకాష్ ,నరసింహ, మహేందర్ యాదవ్, ఉపేందర్, శివకృష్ణ, నితిన్ ముదిరాజ్, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత..పర్యావరణ అనుకూల సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

### జవహర్ నగర్ ప్రాసెసింగ్ ప్లాంటును సందర్శించిన ఎంఎంసీ కమిషనర్



**జవహర్ నగర్, మే20 (నినాదం):** కాలుష్య రహిత పర్యావరణ అనుకూల సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు వేసిన చెత్తను తగలబెట్టినా చట్టరీత్యా చర్యలు తప్పవని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరిం చారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ దమ్మాయిగూడ ప్రాంతంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి బుధవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వినయ కృష్ణారెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వ్యర్థాలు శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెసింగ్ చేయాలని ప్లాంట్ ఎదురుగా ఎస్సీ టీపి సదుపాయం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ నగర్లో ప్రజలతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామ్కి సి ఎస్ ఆర్ నిధులతో రహదారులు, తాగునీటి వసతులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సురక్షితమైన వాతావరణం కల్పించాలని ప్రజలకు ఇబ్బందులు కలగకు ండా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్, డిప్యూటీ కమిషనర్ వసంత, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**ఆమనగల్లు, మే 20(నినాదం):** ఆమనగల్ పట్టణంలోని శ్రీకాంత్ కాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణ గౌడ్ లక్ష్మమ్మ దంపతుల మృతదేహాలకు బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణ గౌడ్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా భర్త మరణాన్ని తట్టుకోలేక భార్య లక్ష్మమ్మ బుధవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలియడంతో భార్యాభర్తలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిసిసి సభ్యులు ఐల శ్రీనివాస్ గౌడ్ ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పద్య నాయక్. ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు కోఆప్షన్ సభ్యుడు ఖాదర్ తదితరులు నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.

## త్వరలో ప్రారంభం కాబోయే ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన ఉండాలి

### బహదూర్పుర డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి



**చార్మినార్, మే20 (నినాదం) :** బహదూర్ పుర నియోజకవర్గంలో త్వరలో ప్రారంభం కాబోయే ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన ఉండాలని జీహెచ్ఎంసీ బహదూర్ పుర సర్కిల్ ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి అన్నారు. ఈ ప్రక్రియ పై ఆమె ఆధ్వర్యంలో సర్కిల కార్యాలయంలో రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పులిపాటి రాజేష్ కుమార్ హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాబోయే ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం కాకుండా చూడాలని సూచించారు. టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ విడతల వారీగా సుమారు ఏడాదిన్నర నుండి రెండేళ్ల వరకు నిర్వహించాలన్నారు. త్వర త్వరగా మూడు నెలల్లో మొత్తం ప్రక్రియ ముగించకూడదన్నారు. పోలింగ్ బూత్ లో ఓటర్ల సంఖ్య 1200 నుండి 1000 కన్నా తక్కువగా ఓటర్లు ఉండేటట్టు చూడాలన్నారు. 2002 - 25 ఏళ్లకు సంబంధించిన ఓటర్ జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. ఏ ఓటర్నైనా తొలగించే ముందు బిఎల్ఓ ఆ ఓటర్ ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి వివరాలు తీసుకున్న తర్వాతనే తొలగించాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగంగా ప్రతి బిఎల్ఓ ఈసీఐ సూచించిన మేరకు ప్రతి ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగంగా సేకరించిన సమాచారాన్ని కనీసం ఐదు ఏళ్ళ పాటు ఈఆర్ఓ ఆఫీస్ లో భద్రపరచాలని తెలిపారు. రాజకీయ నాయకులకు అది అందుబాటులో ఉండాలన్నారు. ముసాయిదా ఓటర్ లిస్టు ప్రచురించగానే అందులోని ఏఎస్డి ( ఆబ్సెంట్ షిఫ్టెడ్, డెత్ ) ఓటర్ లిస్ట్ ని తక్షణమే రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. ఏబిఎల్ఏ కూడా ఓటర్ పౌరసత్వ రుజువు అడగకూడదులన్నారు. ఇలా తదితర అంశాలు ఈఆర్ఓ దృష్టికి తీసుకెళ్ళమన్నారు. వారు ఈ అంశాలను డీఈఓ, సీఈఓ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో ధాన్యం కొనుగోలు సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం



**దుబ్బాక మే 20 (నినాదం) :**దుబ్బాక మండలానికి చెందిన రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులతో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోలు సమస్యలు, ఐకేపీ కేంద్రాల్లో నెలకొన్న ఇబ్బందులు, రైస్ మిల్లర్లకు ఎదురవుతున్న సాంకేతిక మరియు పరిపాలనా సమస్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. రైతులు పండించిన ధాన్యం సకాలంలో కొనుగోలు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక రైతులు ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ ద్వారా చెరువులు, కాలువల్లో సమృద్ధిగా నీరు అందడంతో ఈ ఏడాది రైతులు అధిక స్థాయిలో పంటలు సాగు చేసి మంచి దిగుబడులు సాధించారని పేర్కొన్నారు. అయితే రైతుల కష్టం ఫలించి దిగుబడులు వచ్చినప్పటికీ, వాటిని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వరి, మక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటల సాగులో దుబ్బాక నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పేరుకుపోయి ఉండటం బాధాకరమని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ క్రమబద్ధంగా సాగేదని, రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికలతో కొనుగోళ్లు జరిగేవని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో సమన్వయం లేక వ్యవస్థ పూర్తిగా గందరగోళంగా మారిందని ఆరోపించారు. అధికారులు రైతుల సమస్యలను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని, ఐకేపీ కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేక రైతులు రోజులు తరబడి ధాన్యం వద్దే ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్ల సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. మిల్లర్లకు అవసరమైన అనుమతులు, క్లియరెన్సులు, రవాణా అంశాల్లో స్పష్టత లేకపోవడం వల్ల రైతుల దగ్గరి నుండి ధాన్యం సేకరణలో ఆలస్యం జరుగుతోందన్నారు. ఎఫ్‌సీఐ, సివిల్ సప్లైస్ శాఖ, జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు రైస్ మిల్లర్ల మధ్య సరైన కమ్యూనికేషన్ లేకపోవడం వల్ల చివరకు రైతులే నష్టపోతున్నారని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉంటే ఈ పరిస్థితి వచ్చేదే కాదన్నారు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో కలిపి సుమారు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుండగా, నిల్వ సామర్థ్యం మాత్రం కేవలం 25 వేల మెట్రిక్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ఇంత భారీ ఉత్పత్తికి తగిన గోదాములు, నిల్వ కేంద్రాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తాము రాజకీయాల కోసం మాట్లాడటం లేదని, రైతులు మరియు రైస్ మిల్లర్ల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం లిఫ్టింగ్ పూర్తిగా నత్తనడకన సాగుతోందని, అకాల వర్షాల కారణంగా రైతులు తెచ్చిన ధాన్యం తడిసి నష్టపోతుందని తెలిపారు. కొన్ని చోట్ల ధాన్యం కొట్టుకుపోయే పరిస్థితులు కూడా నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతు పంటను వెంటనే కాంటా పెట్టి మిల్లులకు తరలిస్తే రైతుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, కాని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు రాత్రింబవళ్లు కొనుగోలు కేంద్రాల వద్దే గడపాల్సి వస్తోందన్నారు. ముఖ్యమంత్రి మరియు సంబంధిత మంత్రులు నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించి, ధాన్యం కొనుగోలు మరియు రవాణాలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజల విజ్ఞప్తి మేరకు దుబ్బాక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ముందుకు వచ్చి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో లిఫ్ట్ చేస్తామని హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. రైతుల పక్షాన నిలబడ్డ రైస్ మిల్లర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఐకేపీ కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో దుబ్బాక ప్రాంతానికి చెందిన రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, రైతు ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## ఉచిత ఉపకరణాలు అందజేత



**సిద్దిపేట/బ్యూరో, నినాదం :** జిల్లా విద్యాశాఖ , సమగ్రశిక్ష మరియు అలింకో సహకారం తో దివ్యంగ గత సంవత్సరం నిర్వహించిన గుర్తింపు శిబిరం ఆధారంగా జిల్లాలోని 132 విద్యార్థులకు వివిధ రకాల ఉచిత ఉపకరణాలు స్థానిక టిటిఆర్సి భవన్ లో బుధవారం రోజున అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారిలో అత్యంత ప్రతిభ దాగి వుందని వాటిని వెలికి తీయడం లో ఐఈఆర్పి ల పాత్ర కీలకమని , మనసులో వైకల్యం ఉన్నవారే అసలైన వికలాంగులు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రామస్వామి, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ రంగనాథ్ , జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ నర్మద , అసిస్టెంట్ స్టాటికెల్ ఆఫీసర్ నర్సింహులు, విద్యాశాఖ సూపరిం టెండెంట్ నమిత ఆయా మండలాల నుండి స్పెషల్ ఎడ్యూకె టర్స్ , ఐఈఆర్పిలు, అలింకో నుండి వివిధ డాక్టర్స్ డేటా మాన్ లు పాల్గొన్నారు.

## దండు వెంకట సురేష్ వర్మ సంతాప సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మే20 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి లోని హైందవ నిమంత్రన్ లో ఏర్పాటుచేసిన అరుణోదయ ప్రింటింగ్ ప్రెస్ అధినేత లోక్ సత్తా పార్టీ సీనియర్ నాయకులు దండు వెంకట సురేష్ వర్మ సంతాప సభలో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ వర్మ సమాజంలో గౌరవప్రదంగా జీవించారని, అట్టడుగున ఉన్న బడుగు, బలహీ వర్గాల అభ్యున్నతికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ తో పాటు గోపాల్, వెంకట్ రాజు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్టిపుల్ జోన్లుగా మార్పిడి చేయాలని గవర్నర్‌కు వినతిపత్రం అందజేత

### మేడ్చల్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం) :** హైదరాబాద్ మహానగరం పరిధిలోని హెచ్ఎండిఏ జోనింగ్ విధానంతో చిన్న రైతుల భూ వినియోగాన్ని అన్యాయంగా పరిమితం చేస్తూ, పలుకుబడి ఉన్న వ్యక్తులకు అభివృద్ధిని అనుమతిస్తోందని పిటిషనర్ ఆరోపిస్తున్నారు. మల్టిపుల్ జోన్లు గా మార్పిడి చేయాలని బుధవారం మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాని కలిసి వినతి పత్రం అందజేశారు. "పరిరక్షణ (వ్యవసాయం)" లేదా "ఇతర జోన్‌లు"గా వర్గీకరించబడిన భూములలో ఇళ్ల నిర్మాణం నిషేధించబడిందని నివేదికలు చెబుతున్నాయి. దీనివల్ల రైతులు తమ సొంత భూమిలో నిర్మాణం చేసుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ అసమానతలను పరిష్కరించడానికి జోనింగ్ వర్గీకరణలను మార్చి, కొత్త మాస్టర్ ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని గవర్నర్ ను అభ్యర్థించారు. ఈ సమస్యలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 11 జిల్లాల్లోని 104 మండలాల్లో గల 1355 రెవెన్యూ గ్రామాలకు సంబంధించినవని, ఔటర్ రింగ్ రోడ్ ( ఓ ఆర్ ఆర్) చుట్టుపక్కల ఉన్న గ్రామాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జీహెచ్ఎంసి ) పరిధిలోకి మున్సిపాలిటీలుగా మార్చడం వల్ల రైతులకు సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ పత్రం హిల్ట్ (HILT) విధానాన్ని" విమర్శిస్తుందని ఇది పారిశ్రామిక భూములను వాణిజ్య, నివాస ప్రాంతాలుగా స్వచ్ఛందంగా మార్చుకోవడానికి అనుమతిస్తుందన్నారు. అదే సమయంలో రైతులు తమ సొంత వ్యవసాయ భూమిని మార్చుకోకుండా నిరోధిస్తుందని తెలిపారు. రైతులకు అనుకూలంగా ఉండేలా మాస్టర్ ప్లాన్‌ను పునర్నిర్వచించాలని, జోన్ మార్పిడి ప్రక్రియలను సరళీకరించాలని, నిర్దిష్ట స్థానిక వంతెనల నిర్మాణ అనుమతులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు కళ్లెం బాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బక్క శంకర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న సర్పంచ్



**కొల్చారం మే 20 ( నినాదం ):**స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థి మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో భాగంగా మీ ఇంటి మహాలక్ష్మి కి మా ఇంటి చిరు కానుక హామీల భాగంగా నేడు గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు రు "5116 రూపాయలు ఈ కింది వారికి అందజేయడం జరిగింది. పోతరాజు లక్ష్మి & భాస్కర్, మంద వరలక్ష్మి & శ్రీకాంత్ రాజ్, నాన్న కృష్ణవేణి & సందీప్, తాటి శోభ & వెంకటేశం, నాగం చిత్ర ఉ నితిన్, నాన్నగారి అర్చన & హరీష్ గార్లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ అంకమ్మ నర్సింలు, పి ఎ సి ఎస్ చైర్మెన్ మంద నాగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుబోయిన అశోక్, ఉపాధ్యకుడు దార ప్రకాష్, వార్డ్ మెంబర్ రమావత్ సురేష్, నాగ రమేష్ , నాయి కోటి రమేష్, వడ్ల లక్ష్మీపతి, రంగన్న గారి శ్రీనివాస్ రెడ్డి , రంగన్న గారి నాగార్జున రెడ్డి, కమ్మరి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా వారోత్సవాలు : శంషాబాద్‌లో ఇండోర్ గేమ్స్ పోటీలు



**రాజేంద్రనగర్, మే 20 (నినాదం):** 99 రోజుల 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీ శంషా బాద్ జోన్, 118 డివిజన్ పరిధిలోని మహిళా మండల్‌లో బుధవారం క్రీడా వారోత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిబ్బంది మరియు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఇండోర్ క్రీడల పోటీలను ఏర్పాటు చేశారు. ఈక్రీడావారోత్సవాలలో భాగంగా నిర్వహించిన చెస్, క్యారమ్స్ తదితర పోటీలలో విద్యార్థులు, జీహెచ్ఎంసీ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. "క్రీడల ద్వారా కేవలం శారీరక దృఢత్వమే కాకుండా క్రమశిక్షణ, మానసిక చాతుర్యం, క్రీడాస్ఫూర్తి, ఐక్యత పెంపొందుతాయి. ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేం దుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం." ?పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు, అలాగే పోటీలలో చురుగ్గా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడం పట్ల జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ అధికారులు, మహిళా మండల్ ప్రతినిధులు నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

## రసాయన శాస్త్రంలో కేత స్వరూపకు పీహెచ్.డీ.



**పటాన్చెరు, మే20 (నినాదం) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కేత స్వరూప డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'చాల్కోన్ కలిపిన పిరిడిన్-పిరిమిడిన్, 1,2,4-ఆక్సాడయాజోల్ కలిపిన ఇండోలిజైన్-థయాడయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వరూప చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో, ఆశాజనకమైన వైద్యపరమైన అనువర్తనాలు కలిగిన నూతన రసాయన సమ్మేళనాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ స్వరూప ఔషధపరంగా ముఖ్యమైన రసాయన నిర్మాణాలను ఏకీకృతం చేయడం ద్వారా జీవశాస్త్రపరంగా ప్రాముఖ్యత కలిగిన రెండు శ్రేణుల సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషించినట్టు తెలిపారు. సంశ్లేషించిన ఈ సమ్మేళనాలను ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోపీతో సహా ప్రామాణిక విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి నిర్మాణాత్మకంగా వర్గీకరించి, తదనంతరం వాటి జీవ క్రియాశీలతను మూల్యాంకనం చేశారన్నారు. అనేక సమ్మేళనాలు ప్రోత్సాహకరమైన ఫలితాలను కనబరిచాయని, భవిష్యత్తు ఔషధ అభివృద్ధికి వాటి సామర్థ్యాన్ని సూచిస్తున్నాయని వివరించారు. ఈ అధ్యయనం ఔషధ రసాయన శాస్త్ర రంగానికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని, క్యాన్సర్ చికిత్స కోసం సమర్థవంతమైన చికిత్సా ఏజెంట్ల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. డాక్టర్ స్వరూప సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తాం.. అభివృద్ధిలో ప్రతీకగా తీర్చిదిద్దుతాం

బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ల లో సుడిగాలి పర్యటన..
త్వరలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు, మే20(నినాదం) :**అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని తులసివనం కాలనీ, భ్రమరాంబిక నగర్ కాలనీ, ఏ ఆర్ బృందావన్ కాలనీ, కె ఎస్ ఆర్ కాలనీ, అంజనాద్రి కాలనీ, టైలర్ కాలనీ, ఎన్ ఎస్ ఎల్ కాలనీ, ఎన్ బి ఆర్ కాలనీ, ఇక్రిశాట్ కాలనీలలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. నేరుగా ప్రజలు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సీసీ రోడ్లు, యూజీడీలు, విద్యుత్, తాగు నీరు తదితర అంశాలపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించి నిర్దేశించిన గడువుగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అమీన్పూర్ పరిధిలో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడంతో పాటు.. ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలకు సైతం అందించేందుకు ఇప్పటికే ప్రణాళికలు పూర్తయ్యాయని తెలిపారు. కాలనీలలో ప్రభుత్వ స్థలాలు పార్కులు కబ్జాలు గురికాకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య విషయంలో ప్రజలకు ఇబ్బందులకు తలెత్తకుండా నూతన సిబ్బందిని సైతం నియమిస్తున్నట్లు తెలిపారు. నూతన కాలనీలు ఏర్పడడంతో విద్యుత్ డిమాండ్ పెరిగిందని.. ఇందుకు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లతోపాటు పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడటం తన నైజం అని.. మిగతా సమయం ప్రజల అభివృద్ధి సంక్షేమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు సైతం భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని.. అవసరమైన నిధులు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అతి త్వరలో బీరంగూడలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనన్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి నేరుగా ఎమ్మెల్యేనే స్వయంగాతమ కాలనీలకు రావడం పట్ల ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బాలరాజు, కృష్ణ, యూనుస్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ డిఈ వెంకటరమణ, జలమండలి డిజిఎం శివకుమార్, విద్యుత్ శాఖ ఏడి సంజీవ్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## జ్యువెలరీ షోరూంలు, హోటళ్లలో సీపీ గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీలు

**భద్రతా ప్రమాణాలు తప్పనిసరి, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు**

**కరీంనగర్, మే 20(నినాదం)**

నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో బుధవారం పలు జ్యువెలరీ షోరూంలు, హోటళ్లు, లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, వేణుగోపాల్, వాసాల సతీష్, ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావుతో పాటు స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యువెలరీ షోరూంలలో అర్హత కలిగిన భద్రతా సిబ్బందిని నియమించాలని సీపీ ఆదేశించారు. ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, తనిఖీల కోసం చేతి మెటల్ డిటెక్టర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం చేరే విధంగా అత్యవసర హెచ్చరిక అలారంలను అమర్చాలని తెలిపారు. హోటళ్లు, లాడ్జీల నిర్వాహకులు గదులు అద్దెకు ఇచ్చే ముందు ఖాతాదారుల ఆధార్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. వారి ఫోన్ నంబర్లను ధృవీకరించి, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అన్ని వ్యాపార సముదాయాలు, హోటళ్లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, దృశ్యాలు స్పష్టంగా నమోదయ్యే విధంగా బ్యాకప్ వ్యవస్థలు సక్రమంగా ఉండాలని సీపీ స్పష్టం చేశారు.ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, వ్యాపార సంస్థలు భద్రతా నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని గౌష్ ఆలం కోరారు. భద్రతా ప్రమాణాలను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## క్రీడలతో శారీరక దృఢత్వం, వారసత్వ పరిరక్షణలో యువత కీలకం

- హెరిటేజ్ వాక్‌లో భారీగా పాల్గొన్న క్రీడాకారులు, విద్యార్థులు
- నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, మే20(నినాదం)**

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించి క్రమశిక్షణను అలవర్చుతాయని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న యువజన, క్రీడా వారోత్సవాల్లో మూడో రోజు బుధవారం జిల్లా యువజన క్రీడాశాఖ, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో నగరంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు.అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి అంబేద్కర్ స్టేడియం వద్ద పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వారసత్వ సంపద, సంస్కృతిని పరిరక్షించాలనే సందేశంతో సాగిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నగర ప్రధాన వీధుల్లో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు.

అనంతరం అంబేద్కర్ స్టేడియంలో కొనసాగుతున్న ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలో విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, క్రీడల్లో రాణించాలంటే శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని అన్నారు. వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని క్రీడాకారులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. యువత తమ వారసత్వ సంపద, సంస్కృతిని కాపాడటంలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఎంవైబీ సమన్వయకర్త తిరుపతి రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, పర్యాటక శాఖ ప్రతినిధులు, అంబెద్కర్ వాకర్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు గుడిపాటి రమణ రెడ్డి, రవీందర్ రెడ్డి, దాసరి అశోక్, వివిధ క్రీడా సంఘాల నిర్వాహకులు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే

# కఠిన చర్యలు

- పత్రాలు లేని మోటార్ సైకిళ్ల స్వాధీనం
- వీణవంక జమ్మికుంట మండలాల్లో పోలీసుల కార్డెన్ సర్చ్..



**జమ్మికుంట, మే 20 (నినాదం)**

మానేరు పరివాహక ప్రాంతాలైన గంగ్రపల్లి విలాసాగర్, తనుగుల, వీణవంక మండలంలోని కోర్కల్, కొండపాక గ్రామాల నుండి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐలు రామ కృష్ణ గౌడ్ ,కర్ణాకర్ తెలిపారు. హుజురాబాద్ ఏసిపి మాధవి ఆదేశాల మేరకు వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామం తో పాటు జమ్మికుంట మండలంలోని తనుగుల గంగ్రపల్లి, విలాసాగర్ గ్రామాలలో కాటన్ సెర్చ్ నిర్వహించారు. కోర్కల్ గ్రామంలో అనుమతి లేనటువంటి 58 బైకులతో పాటు సరైన పత్రాలు లేని రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. అదేవిధంగా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో సరైన పత్రాలు లేని ఎనిమిది మోటార్ సైకిల్ తో పాటు రెండు ఖాళీ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తప్పకుండా సహాయ సహకారాలు అందజేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని దారిని ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చేపట్టవలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. రాత్రి వేళలో కానీ మధ్యాహ్న సమయంలో గానీ అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు తగు సమాచారము ఇవ్వాలని కోరారు. మానేరు పరివాహక ప్రాంతంలో నుండి ఎక్కువగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు తల్లిదండ్రులు ఇచ్చి నట్లయితే వారిపై కేసులు నమోదు చేయ డం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ జమ్మికుంట రూరల్ సిఐ పులి వెంకట్, ఎస్సైలు ఆవుల తిరుపతి, శేఖర్ రెడ్డి, యునెస్ ఖాన్, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ భరోసా

- మంచానపడ్డ రోగుల కోసం ప్రత్యేక బెడ్లు అందుబాటులోకి
- సేవలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి..



**మెట్ పల్లి, మే 20 ( నినాదం)**

అనారోగ్యంతో మంచానపడి నిత్యకృత్యాలు నిర్వహించుకోవడంలో ఇబ్బందులు పడుతున్న రోగులకు అండగా నిలుస్తూ మెట్‌పల్లి పట్టణంలోని ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరో సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది. రోగుల సంరక్షణకు అనుకూలంగా ఉండే రెండు ప్రత్యేక బెడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి మానవత్వాన్ని చాటుకుంది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఈ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వస్తే ఎంతోమంది నిరుపేదలకు ఊరటనిస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవసరమైన సమయంలో చేయూత అందించడం గొప్ప సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ప్రస్తుతం కుటుంబాల్లో వృద్ధులు, ప్రమాదాల్లో గాయపడిన వారు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి ఈ ప్రత్యేక బెడ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ సేవలు పెద్ద ఊరటనిస్తాయని పేర్కొన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. అవసరమైన వారు ట్రస్ట్‌ను సంప్రదిస్తే ఉచితంగా ఈ బెడ్లు అందజేస్తామని తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి భవిష్యత్తులో వైద్య సహాయం, అత్యవసర సేవలు కూడా అందించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవీన్, కౌన్సిలర్లు గుడికందుల అజయ్, బత్తుల నరేష్, ట్రస్ట్ సభ్యులు సంతోష్, రాము, మనోజ్, ప్రసాద్, అరవింద్, జైష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తూ, ఇలాంటి సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం




**జమ్మికుంట 20 మే (నినాదం)**

దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించిన ఆల్ ఇండియా కెమిస్టుల బంద్ జమ్మికుంటలో విజయవంతంగా జరిగింది.ఆన్లైన్ ద్వారా విచ్చలవిడిగా మందులు అమ్మడం, మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో యువత చెడు ప్రభావాలకు గురవుతున్నారని కెమిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆన్లైన్‌లో నకిలీ మందులు విక్రయాలు పెరుగుతుండటంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వ దృష్టి ఆకర్షిం చేందుకు ఒకరోజు బంద్‌కు పిలుపుని చ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జమ్మికుంట కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని మెడికల్ షాపులు సహకరించాయి.ఈ బంద్ విజయవంతం కావడానికి సహకరించిన జమ్మికుంట కెమిస్ట్రీ సోదరులందరికీ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పైడిమర్రి వెంకటేశ్వర్లు, కె.ఆర్.వి. నరసయ్య, వెంకన్న, భాస్కర్ లింగం, శ్యామ్ కిషోర్, రమేష్, దేవేందర్, సత్యం, ప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ భారీ నిరసన

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపును ఖండిస్తూ ఎడ్లబండి--రిక్షా ర్యాలీ
- చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా.మేడిపల్లి సత్యం



**కరీంనగర్, మే20(నినాదం )**

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా పెట్రోల్, డీజిల్ ధరలు రోజు,రోజుకు పెరుగుతున్నాయని ఆరోపిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎడ్లబండ్లు, రిక్షాలతో జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. నాయకులు ఎడ్లబండ్లపై ప్రయాణిస్తూ నిరసన వ్యక్తం చేయగా, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలను రిక్షాలపై ఎక్కించి ర్యాలీ నిర్వహించారు.డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ఎన్నికల అనంతరం ఇంధన ధరలు పెరుగుతాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముందుగానే హెచ్చరించారని గుర్తుచేశారు. అదే విధంగా ఇప్పుడు ధరలు అమాంతం పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు అధికంగా ఉన్నప్పటికీ ప్రజలపై భారాన్ని మోపలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలను తగ్గించాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా కేంద్రం ఎక్సైజ్ సుంకాలు, సెస్సుల పేరుతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. ఇంధన ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, యూపీఏ ప్రభుత్వంలో ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఇంధన ధరలను నియంత్రించామని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేస్తూ ప్రజలపై భారం మోపుతోందని విమర్శించారు. ధరలు తగ్గించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం మాట్లాడుతూ, ఇంధన ధరల పెరుగుదలతో రైతులు, ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బుగ్గారం మండల కాంగ్రెస్‌కు నూతన కార్యవర్గం

**నియామక పత్రం అందించిన డీసీసీ అధ్యక్షులు**



**బుగ్గారం, మే 20( నినాదం):**

బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నగునూరి నర్సగౌడ్,జనరల్ సెక్రటరీగా మద్దునూర్ మాజీ సర్పంచ్ బత్తుల తిరుపతి నియమితులయ్యారు.ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజేంగి నందయ్య వారికి నియామక పత్రాలు బుధవారం అందజేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయని నందయ్య తెలిపారు. పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో గెలుపునకు అందరినీ కలుపుకొని కృషి చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు



## కిషోర బాలికలకు ప్రత్యేక శిబిరం...

**జమ్మికుంట, మే 20 (నినాదం)**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కిశోర బాలికలకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కిషోరా బాలికలకు మెప్మా, వావిలాల ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ మొలుగు చందన, డాక్టర్ మహోన్నత పటేల్ లు కిషోరా బాలికలకు పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 15-18 సంవత్సరాలు ఉన్న కిషోరా బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. బాలికలు విధిగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలన్నారు. బాలికలకు ఎటువంటి సందేహాలు ఉన్న నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్ వైజర్ అనిల్, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, కొండపాక సదానందం హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏ ఎన్ ఎం రాధ, మంజుల, రజిత, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, అర్పిలు, ఆశ వర్కర్లతో పాటు కిషోరా బాలికలు పలువురు పాల్గొన్నారు.

## జండా పాట ఆవిష్కరించిన కవిత

**హుజురాబాద్ ,మే20(నినాదం):**

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత జండా పండగన మాసొచ్చవాల ప్రారంభం రోజును పురస్కరించుకొని ప్రముఖ రచయిత బుర్ర నటరాజ్ రచించిన అదిగో జండా స్వరాష్ట్ర పాలనకూ..అండా... అమరవీరులా..త్యాగాలకు జోహార్లూ ఈ జండా పాటను బుధవారం హైదరాబాద్ లోని తన నివాసంలో పోస్టర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జండా పండగ ఈనెల 20వ తేదీ నుండి జూన్ నెల 20 వరకు కొనసాగుతుంది అని కార్యకర్తలు జండా పండుగను ఉత్సాహంగా నిర్వహించుకోవలని కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక పాటను రచించిన బుర్ర.నటరాజ్ ను అభినందించారు. ప్రజలకు కార్యకర్తలకు అమ్మగా అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజలపక్షాన ఉంటాను అని అన్నారు గత ప్రభుత్వం కళాకారులను విస్మరించిందని ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయ్యిందని విమర్శించారు. మా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కళాకారులకు పెద్దపీట వేస్తామని అండదండగా ఉంటానని సబ్బండ వర్గాలకు అమ్మగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల మనోజ, హుజురాబాద్ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ కూకట్ల సంతోష్ యాదవ్, కొరపల్లి సురేష్,రొంటాల రాజ్ కుమార్,నిమ్మటూరి రమ తదితరులు పాల్గొన్నారు.




## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

**ఇల్లందు, మే 20, నినాదం:**

ఆన్లైన్ విధానంలో మందుల అమ్మకాలు నిలిపివేయాలని, దీనికోసం జీఎస్ఆర్ 817 ను సవరించాలని కోరుతూ ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం ఇల్లందులో చేపట్టినమెడికల్ షాపుల బంద్ విజయవంతమైనది మెడికల్ షాపుల బంద్ నేపథ్యంలో మెడికల్ షాప్ నిర్వాహకులు స్థానిక జగదాంబ సెంటర్ నుంచి ఆమ్ బజార్ మీదుగా పటేల్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు మాట్లాడుతూ చిన్న మందుల షాపుల కోసం కార్పొరేట్లు ఇచ్చే భారీ డిస్కౌంట్లను అరికట్టాలని కోరారు. నకిలీ మందులను నివారించాలని, నాణ్యతలేని నకిలీ మందుల వ్యాప్తిని అందుకోవడానికి జిఎస్ఆర్ 220 ను ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి జహీర్ అహ్మద్, మెడికల్ షాప్ నిర్వాహకులు కొత్తూరు రామారావు, నాగేశ్వరరావు, సందీప్, గౌరీశెట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి పింఛన్ డబ్బులు కాజేసిన ప్రబుద్ధుడు...

**జమ్మికుంట, మే 20 (నినాదం)**



జమ్మికుంట పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ లో ఓ వృద్ధురాలికి పింఛన్ అదనంగా వస్తుందని బురిడీ కొట్టించి నాలుగువేల రూపాయలు కాజేసిన ఘటన చోటు చేసుకుంది. ఇల్లంతకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన రామంచ ఐలమ్మ అనే వృద్ధురాలు బ్యాంకు నుండి పింఛన్ 4000 రూపాయలను డ్రా చేసుకొని తీసుకొని వెళ్తుండగా తెలియని వ్యక్తి వృద్ధురాలి వద్దకు వచ్చి పెంచను 6000 వస్తుందని 4000 ఎలా తీసుకున్నావు 2000 గురించి బ్యాంకులో అడుగుదామని అక్కడికి తీసుకుని వెళ్లి వృద్ధురాలిని డబ్బులు ఇవ్వమని చెప్పి వృద్ధురాలు జిరాక్స్ కోసం అని బయటకు వెళ్ళగానే అక్కడి నుండి వెళ్లిపోయాడు. దీంతో వృద్ధురాలు తాను అదనంగా 2000 రూపాయలు వస్తాయని నమ్మి 4000 ఇచ్చినట్లు తనను మోసం చేసి డబ్బులు తీసుకొని వెళ్ళిపోయాడు అని ఆవేదన వ్యక్తం చేసింది. వృద్ధురాలిని మోసం చేసి డబ్బులు తీసుకుని వెళ్లిన సంఘటన పూర్తిగా సీసీటీవీ ఫుటేజీలో పూర్తిగా రికార్డు కావడం జరిగింది. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

**జమ్మికుంట, మే 20 (నినాదం)**

కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ మహేశ్వరి దంపతుల రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్. బుధవారం జమ్మికుంట పట్టణంలోని మోతుకులగూడెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు బుడిగి శ్రీకాంత్ మహేశ్వరుల దంపతుల రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### -హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**హనుమకొండ, మే 20, (నినాదం):** హనుమకొండ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్ అధికారులు జిల్లాలోని గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వాటి పురోగతి, బిల్లుల చెల్లింపు, గ్రౌండింగ్ కాని ఇండ్లకు సంబంధించిన వివరాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా లక్ష్యం మూడు వేల నలభై ఐదు కాగా ఇప్పటి వరకు జిల్లాలో రెండు వేల తొంభై పూర్తయ్యాయని పేర్కొన్నారు. జూన్ రెండు నాటికి తొమ్మిది వందల యాభై ఐదు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయడంపై గృహ నిర్మాణ, ఎంపీడీవోలు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, ఎంపీడీవోలు, ఏఈలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన కానుగుల



**కల్వకుర్తి మే 20 (నినాదం):** వెల్దండ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు రూ,1 లక్షల విరాళాన్ని ఆలయం కమిటీ సభ్యులకు మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్ దామోదర్ రెడ్డి శ్రీదేవి సింహారెడ్డి మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ వార్డు సభ్యులు జంగిలి ఆనంద్, శేఖర్ పిల్లి దేవేందర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ప్రవీణ్,బిట్టి సైదులు, టైలర్ వెంకటయ్య పాల్గొన్నారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్



**పెద్దపల్లి రూరల్ మే 20 (నినాదం) :** జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు డే--3 కార్యక్రమంగా ప్రభుత్వ ఐటీఐ కళాశాల, పెద్దపల్లిలో నిర్వహించిన యూత్ పార్లమెంట్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది.ఈ సందర్భంగా పాటల పోటీలు మరియు కథ వర్ణన కార్యక్రమాలు నిర్వహించబడగా, కార్యక్రమానికి 280 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈ నెల 23వ తేదీన పెద్దపల్లి ఐడీఓసీ కలెక్టరేట్‌లో మెమెంటోలు అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి ఎం.రాజశేఖర్ గారు,ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ గారు,వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ ఆఫీసర్లు,అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### జూన్15 లోపు ఆసక్తి గల పౌరులు సభ్యులుగా చేరాలి

### టూరిజం గైడ్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి రూరల్,మే -20(నినాదం):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధ వారం జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యా లయంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పార్లమెంట్ యాక్ట్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మార్గదర్శనంలో,రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ నాయకత్వంలో బహుముఖ సేవలందిస్తున్న అతి పెద్ద సంస్థ అని కలెక్టర్ పేర్కొన్నారు.మే15 నుండి జూన్ 15,2026 వరకు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని,రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం,ఉచిత స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు,క్యాన్సర్, సికిల్ సెల్,తలసేమియా రోగులకు ఉచిత రక్తాన్ని అందించడం,సీనియర్ సిటిజన్స్ హోమ్స్,అనాథ శరణాలయాలు,ఉచిత ప్రసూతి వైద్యశాలల నిర్వహణ వంటి ఎన్నో అద్భుతమైన సామాజిక సేవలు అందుతున్నాయని కలెక్టర్ వివరించారు. అనంతరం పెద్దపల్లి మండలం కొత్తపల్లికి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కనుకుంట్ల సదానందం కు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని జిల్లా కలెక్టర్ అందించారు.18 సం,రాల వయస్సు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఈ సంస్థలో సభ్యుడిగా చేరుటకు అర్హుడని, ఆసక్తి గలవారు ఆన్‌లైన్ ద్వారా జీవిత, వైస్ ప్యాట్రన్,ప్యాట్రన్ సభ్యునిగా చేరవచ్చని సూచించారు. సభ్యత్వ నమోదు కొరకు పాస్పోర్ట్ సైజ్ ఫోటో,ఐడి ప్రూఫ్ నిమిత్తం ఆధార్ కార్డు,ఓటర్ ఐడి కార్డ్,పాన్ కార్డ్ అవసరమవుతాయని తెలిపారు.సభ్యులుగా చేరదలచిన వారు అధికారిక వెబ్సైట్ https://redcross.cgg.gov.in ద్వారా గానీ,లేదా గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎవశ్రీఖఅస్త్రుఖు =వఎ జతీశీంం మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని గానీ నమోదు చేసుకోవచ్చని, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు నోడల్ ఆఫీసర్లుగా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్,ప్రాజెక్ట్ డైరెక్టర్ గ్రామీణ అభివృద్ధి అధికారిని నియమించామని, వారి కార్యాలయాల్లో ప్రత్యేకంగా డాటా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రెగ్యులర్ గా సమీక్షిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో టూరిజం గైడ్ పోస్టర్ ను జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి, ఉపాధి కల్పనాధికారి ,రాజశేఖర్, సహాయ కార్మిక అధికారి మహమ్మద్ రఫీ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కావేటి రాజగోపాల్,తదితరులు,పాల్గొన్నారు.

## పరిశోధన కేంద్రంలో మే 23 నుంచి విత్తన వారోత్సవాలు

### జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర



**పెద్దపల్లి రూరల్,మే-20(నినాదం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలో భాగంగా,కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఈ నెల 23 నుండి 30 వరకు విత్తన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కూనారం పరిశోధన కేంద్రం కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కూనారం పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన అత్యుత్తమ రకం "కూనారం సన్నాలు కె.ఎన్.ఎమ్ 1638 ఫౌండేషన్ విత్తనం సుమారు 250 క్వింటాళ్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని,?10 కిలోల విత్తన సంచి ధర రూ.750 గా ఉందని, ఈ రకం విత్తనం కొనుగోలు చేయడానికి ఆసక్తి కలిగిన రైతులు ఈ నెల 22వ తేదీ నుండి అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నామని, పరిమిత పరిమాణంలో విత్తనాలు అందుబాటులో ఉన్నందున,ప్రాంతీయ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విత్తన బుకింగ్ ఇతర పూర్తి వివరాల కోసం 8333818202 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని డాక్టర్ బి.సతీష్ చంద్ర కోరారు.

## చెరువు బుర్ర తూము తీసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలి

### పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు



**సుల్తానాబాద్, మే 20(నినాదం):** ఊర చెరువు బుర్ర తూము తీసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కూ కట్ల నాగరాజు అధికారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులుమాట్లాడుతూ,సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పెద్ద చెరువు దాదాపు 300 వందల పైగా భూమి సాగు చేసుకుని రైతులు జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు. చెరువులో నిలువ ఉన్న నీటిని గుర్తు తెలియని వారు బుర్ర తూము షట్టర్ తీసి నీటిని వృథాగా తూము ద్వారా బయ టకు వదిలిన వారిపై చర్య తీసుకోవాలని కోరా రు.అలాగే వేసవి కాలంలో ఎండలు మండు చు న్నవి పశువులకు నీటి కొరత లేకుండా చెరువులో నీరు ఉపయోగపడుతుంది.అంతే కాకుండా ఈ సారి తక్కువ వర్ష పాతం ఉన్నందున చెరువు నీ రు పూర్తిగా తీసి వేయడం వలన వచ్చే కాలం పం టకు నీటి సమస్య ఏర్పడుతుంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, తీసిన వారిపై ఆగ్రహం వ్య క్తం చేశారు. ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించడంతో వారు వెంటనే స్పందించి తూము షట్టర్ మూసి వేశారు. సుల్తానాబాద్ పెద్ద చెరువు దాదాపు 316 ఎకరాల 18 గుంటల విస్తీర్ణం ఉన్న చెరువు ప్రస్తుతం 217 మాత్రమే ఎకరాల వరకు రెవెన్యూ అధికారుల చెబుతున్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావుకు మనవి చేయునది ఏమనగా చెరువు అభివృద్ధి కార్యక్ర మములో భాగంగా గత సమావేశములో చెరువు శిఖరం 316 ఎకరాల 18 గుంటల విస్తీర్ణం గల చె రువు చుట్టూ ఒక గుంట భూమి కూడా అక్రమ దారుల చేతుల్లోకి పోకుండా హద్దులు ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం కావాలి

### ఎస్ఆర్‌డిఎస్ డైరెక్టర్ గడ్డం రాంబాబు




**వైరా మే 20( నినాదం ):** దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా వారిలో మనోధైర్యాన్ని పెంపొందించగలుగుతామని ఎస్ఆర్డీఎస్ డైరెక్టర్ గడ్డం రాంబాబు పేర్కొన్నారు. వైరా మండల పరిధిలోని పాలడుగు హైస్కూల్లో బుధవారం దివ్యాంగులకు ఇటీవల ఇచ్చిన వ్యాపార నైపుణ్య శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్లను ప్రదానం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో తమ సంస్థ సభ్యులు, పలువురు దివ్యాంగులకు వివిధ వ్యాపార రంగాలకు సంబంధించిన అంశాలలో శిక్షణను అందించేందుకు విశేషంగా కృషి చేశారని అభినందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్హతలను బట్టి, అవకాశం ఉన్న వారందరికీ చిరు వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలను అందిస్తామన్నారు. ఈ సభలో పాలడుగు గ్రామ సర్పంచ్ నరసింహారావు, పర్పుల్ డివిఎప్ సొసైటీ ఇన్చార్జ్ పెనుగొండ ఉపేందర్, ఎస్బిఐ ఆర్ఎస్ఈటిఐ ఫ్యాకల్టీ షేక్ హైద్బాపాషా, ఎస్ఆర్డిఎస్ ప్రతినిధి ప్రతాప్, ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సీఎల్‌లో భారీ అవినీతి బాంబు పేల్చిన మహేందర్ గౌడ్

### -కార్మిక దోపిడీ నుంచి అక్రమ టెండర్ల వరకు అన్ని ఆధారాలు బయటపెడతాం



**గోదావరిఖని మే 20 (నినాదం):** గోదావరిఖని కేంద్రంగా ఉన్న =ఖీజూ సంస్థలో కార్మికులపై తీవ్ర దోపిడీతో పాటు కోట్ల రూపాయల అక్రమ టెండర్ల వ్యవహారం కొనసాగుతోందని ఎన్‌హెచ్ ఆర్‌సీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మహేందర్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ అక్రమాలపై పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, త్వరలోనే ఢిల్లీ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణకు దారి తీస్తామని హెచ్చరించారు."ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నారు"తక్కువ మంది కార్మికులతో అధిక పనిభారం మోపుతున్నారన్న ఆరోపణకంపెనీ ప్రారంభమైన నాటి నుంచే స్థానిక నిరుద్యోగ యువతను ఉద్యోగాల పేరుతో నమ్మించి మోసం చేస్తున్నారని మహేందర్ గౌడ్ ఆరోపించారు. ప్రస్తుతం అవసరమైన స్థాయిలో కార్మికులు లేకపోయినా, ఉన్న కొద్ది మంది సిబ్బందిపైనే అధిక పనిభారం మోపుతూ వారి హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. కార్మికుల సమస్యలపై మేనేజ్‌మెంట్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు."అధికారిక టెండర్లు లేకుండానే కోట్ల స్క్రాప్ మాయం"డ్రమ్ములు, మోటార్లు, కేబుల్స్ అక్రమంగా తరలిస్తున్నారన్న ఆరోపణలుకంపెనీలోని డ్రమ్ములు, స్క్రాప్ మెటీరియల్, ఎలక్ట్రానిక్ మోటార్లు, గ్యాస్ కట్టర్లు, కంట్రోల్ వాల్వులు, పైపులు, కేబుల్స్, నట్‌బోల్ట్స్ వంటి విలువైన వస్తువులను ఎలాంటి అధికారిక టెండర్లు లేకుండానే అక్రమ మార్గాల్లో తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో పలువురు విభాగాల అధికారులు కుమ్మక్కయ్యారని పేర్కొన్నారు.ఆన్‌లైన్‌లో ఎక్కడా టెండర్ వివరాలు అందుబాటులో లేకపోవడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోందన్నారు.అన్ని విభాగాల అండతోనే స్కామ్ కొనసాగుతోందిస్టోర్స్ నుంచి ఫైనాన్స్ వరకు అధికారుల పాత్రపై అనుమానాలుస్టోర్స్, పర్చేస్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, హెచ్‌ఆర్, సివిల్, సేఫ్టీ అండ్ ఫైర్, ఫైనాన్స్ విభాగాల సహకారంతోనే ఈ భారీ అక్రమ వ్యవహారం కొనసాగుతోందని మహేందర్ గౌడ్ ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన మెటీరియల్ అక్రమంగా బయటకు వెళ్తున్నప్పటికీ బాధ్య అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు."ఆర్‌టీఐకి తప్పుడు సమాచారం ఇచ్చి నిజాలు దాచుతున్నారు"మూడు సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టం కింద పోరాటంగత మూడు సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టం (=×) ద్వారా వివరాలు కోరుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు కావాలనే తప్పుడు సమాచారం ఇస్తూ అసలు విషయాలను దాచిపెడుతున్నారని ఆయన ఆరోపించారు. అక్రమాలను కప్పిపుచ్చేందుకే ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైతే ఒక్కొక్కటిగా బయటపెడతామని స్పష్టం చేశారు."ఢిల్లీ విజిలెన్స్ వరకు వెళ్తాం"బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదుఆర్ఎఫ్‌సీఎల్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై అన్ని ఆధారాలను సేకరించి త్వరలోనే ఢిల్లీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేస్తామని మహేందర్ గౌడ్ తెలిపారు. పూర్తి స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు.తప్పుడు సమాచారం ఇచ్చి నిజాలను దాచిపెట్టిన అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవని, చివరి వరకు పోరాడి అవినీతిని బహిర్గతం చేస్తామని స్పష్టం చేశారు.

## పెద్దపల్లి జిల్లాలో వేగంగా మొక్కజొన్న కొనుగోళ్లు

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

### జిల్లా వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 10,089 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి...

### ఈరోజు ఒక్కరోజే సుమారు 1,600 మెట్రిక్ టన్నుల పంట సేకరణ

### రవాణా కోసం 110 వాహనాలు, 91 ట్రాక్టర్లు,19 లారీలు,డీసీఎంలు



**పెద్దపల్లి రూరల్,మే- 20(నినాదం):** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్లు అత్యంత పారదర్శకంగా, వేగంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.మే 20,2026 నాటికి జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్ల తాజా పరిస్థితిని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 23,000 మెట్రిక్ టన్నుల (మీం) మొక్కజొన్నను సేకరించాలని అంచనా వేయగా,ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 10,089 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని, కేవలం ఈరోజు ఒక్కరోజే సుమారు 1,600 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వివరించారు.మొత్తం అంచనా వేసిన మొక్కజొన్న కొనుగోలు: 23,000 మెట్రిక్ టన్నులు, ?ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొక్కజొన్న:10,089 మెట్రిక్ టన్నులు, ?ఈరోజు జరిగిన కొనుగోలు సుమారుగా 1,600 మెట్రిక్ టన్నులు, ?జిల్లాలో అందుబాటు లో ఉన్న మొత్తం నిల్వ సామర్థ్యం 23,000 మెట్రిక్ టన్నులు రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ నిల్వ కేంద్రాలు గోదాం, మార్కెట్ కమిటీలలో ఏఎంసి తగిన సామర్థ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు.

## భానుడి భగభగ

### ప్రమాదవశాత్తు లారీలో మంటలు

### డ్రైవర్, క్లీనర్ సేఫ్



**సుల్తానాబాద్, మే 20(నినాదం):** అసలే మిట్ట మధ్యాహ్నం సూర్య భగవానుడు ఉ గ్ర రూపం దాల్చడంతో సుల్తానాబాద్ నుండి మట్టి లోడుతో కరీంనగర్ వైపువెళ్తున్న లారీలో అకస్మా త్తుగా ఇంజన్ నుండి అధిక వేడికి మంటలు చెల రేగాయి. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని రైస్ మిల్లుల సమీపాన మట్టి లోడ్ కరీం నగర్ వైపు వెళు న్న లారీలో ప్రమాదవశాత్తు మం టలు చెలరేగడంతో డ్రైవర్, క్లీనర్ అప్రమత్తమై లా రీలో నుండి తక్షణమే దూకి తమ ప్రాణాలనురక్షించుకున్నారు.లారీలోమం టలు చెలరేగి క్యాబిన్ పూర్తిగా దగ్ధమైపోయింది. దీంతో చుట్టుపక్కల ఉ న్న రైస్ మిల్లులోని వివిధ కార్మికు లు మంటలు ఆ ర్పి వేసేందుకు చర్యలు చేపట్టారు. ఎండ తీవ్రత వల్ల అగ్నిఖీలలు ఎగిసిపడడంతో తీవ్రవేడి ప్రభా వం రాగా ఆపే ప్రయత్నం చేసినవారు సైతం వేడి ని తట్టుకోలేకపోయారు. ప్రాణనష్టం జరగకపో వడంతో ఊపిరిపీల్చుకున్నారు.సంఘటన స్థలా నికి చేరుకున్న ఎస్సైచంద్రకుమార్ మంటలను ఆ ర్పి వేయించి రోడ్డు పైఉన్న లారిని పక్కకు తప్పిం చి రాకపోకలను క్రమబద్ధీకరించారు.

## వడదెబ్బతో రైతు మృతి



**ధర్మారం మే 20 (నినాదం)** మండలంలోని నర్సింగా పూర్ గ్రామానికి చెందిన సామ లక్ష్మారెడ్డి అనే రైతు ఈరోజు వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈరోజు ఉద యం నుండి తన పొలంలో గడ్డి కట్టలు ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న క్రమంలోనే అస్వ స్థకు గురైనట్లు తెలిపారు. అనంతరం ఇంటికి వెళ్లి ఆర్.ఎం.పి డాక్టర్ తో ఇంజక్షన్ తీసుకొని కాసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం మళ్లీ పశువులకు నీరు పెట్టి వస్తానని ఇంట్లో చెప్పి పశువుల పాక ముందరనే చెట్టు కింద కూర్చొని ప్రాణాలు వదిలారని తెలిపారు. పశువుల కాపల ద్వారా మృతి చెందిన వార్త కుటుంబ సభ్యులకు తెలియగా మృతుడు అందరితో స్నేహభావంగా మెదిలేవాడని గ్రామస్తులు అంటున్నారు.

## ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

### వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడే అర్హత బి.ఆర్.ఎస్ పార్టీ వారికి లేదు..

### రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లో నాల్గవ స్థానంలో పెద్దపల్లి నియోజకవర్గం..

### అక్రమ దందాల గురించి మీకు తెలిసినంత మాకెవ్వరికి తెలియదు..

### మట్టి అమ్ముకునే చరిత్ర మీది..

### ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ



**పెద్దపల్లి రూరల్ మే 20(నినాదం):** పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రైతన్నల విషయంలో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామని, పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు విషయంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయని వివరించారు. నిన్న మంగళవారం రోజున మనోహర్ రెడ్డి మాటలను వింటుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉన్నాయని వారి మాటలు ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని, మా ప్రభుత్వంపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అసలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడే అర్హత మనోహర్ రెడ్డి కి లేదని వారి హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు పది నుండి పదిహేను కిలోల వరకు కోతలు విధించి రైతుల నడ్డి విరిచిన ఘనత వారిదే అని ఆ విషయం రైతులు కూడా ఎక్కడి వెళ్లినా చెబుతారని అన్నారు. రాష్ట్రంలోనే వరి కొనుగోళ్లో పెద్దపల్లి నాలుగోవ స్థానంలో ఉందని గుర్తు చేశారు.మనోహర్ రెడ్డి తెలిసినంత అక్రమ దందాల గురించి మాకెవ్వరికి తెలియదని వారి ప్రభుత్వ హయంలో ఇసుక మాఫియా మరియు మట్టి అక్రమ దందాలు చేసింది ఎవరో అని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు.వారు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సాగునీరంది చక అరిగోస పెట్టి అన్నదాతల ఆదాయానికి గండికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు టేలాండ్ ప్రాంతానికి కూడా సాగునీరు అందించి రైతన్న మొహంలో ఆనందం చూసామని రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట విషయంలో కూడా ఎలాంటి కోతలు లేకుండా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు.మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు.ప్రభుత్వం సేకరించిన మక్కలకు మార్కెటింగ్ లేకున్నప్పటికీ నష్టాన్ని భరిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు.గత బిఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రజాప్రతినిధులు కొనుగోళ్లలో పూర్తి స్థాయిలో రైతులకు అన్యాయం చేశారని చెప్పారు.మాజీ ఎమ్మెల్యే మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని మనోహర్ రెడ్డి శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు మట్టి అక్రమ దందాలు చేసి వారి విద్యాసంస్థల్లో నిలువ చేసుకున్న విషయం కూడా ప్రజలకు తెలుసని గతంలో పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ గోదాం రేకులు కూడా ఎత్తుకుపోయిన ఘనత మాజీ ఎమ్మెల్యే దే అని ఇలా చెప్పుకుంటూ పోతే మీ లీలలు ఇంతా అంత కావని ఎద్దేవ చేశారు.మీరు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ వారికి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదని కేటీఆర్ మరియు హరీష్ రావు ప్రమేయంతో ప్రజా ప్రభుత్వంపై లేని పోనీ ప్రెస్ మీటులు పెట్టి విమర్శలు చేస్తామంటే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు,సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు,మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు,పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు మరియు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండంలో దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం



**గోదావరిఖని, మే 20 (నినాదం):** పరిశుభ్రమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా ఎన్‌టీపీసీ రామగుండం పరిధిలోని దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సామూహిక బాధ్యతను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని డీఎంఎస్ అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సామంత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో అలవాటు చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.దీప్తి మహిళా సమితి సభ్యులు ఉత్సాహంగా పాల్గొని టౌన్‌షిప్‌లోని ముఖ్య ప్రాంతాలను శుభ్రపరిచారు. అలాగే చెత్తను సరైన విధంగా పారవేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.సమాజంలో మహిళలు మార్పుకు నాయకత్వం వహించగలరనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఎన్‌టీపీసీ రామగుండం పరిశుభ్రత, సుస్థిర అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.

# కంచి పీఠాధిపతి చేతుల మీదుగా
# సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం
## దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్





మహాదేవపూర్ మే 20, (నినాదం):

నేటి నుండి జూన్ 1 వరకు పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో జరిగే సరస్వతి అంత్య పుష్కరాలను కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి చేతుల మీదుగా ప్రారంభించినట్లు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. బుధవారం దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు గోవిందా హరి లతో కలిసి సరస్వతి ఘాట్, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న గోదావరి సంఘం ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో జరిగే ఈ పుష్కర స్నానాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసిందని, అంత్యపుష్కరాల మొదటి రోజైన గురువారం కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పవిత్ర పుష్కర స్నానాన్ని ఆచరించి వేడుకలను శాస్త్రుక్తకంగా ప్రారంభిస్తారని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు వసతి, త్రాగునీరు, గాట్ల వద్ద రక్షణ చర్యలతో పాటు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె వివరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో భక్తులను అలరించేందుకు అద్భుతమైన ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు, ప్రతిరోజు సాయంత్రం కాశీ పండితుల సరస్వతి నది హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు. ఈ 12 రోజులపాటు జరిగే పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పుష్కర శ్రమలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకొని పునీతులు కావాలని ఆమె భక్తులకు పిలుపునిచ్చారు.



# అగ్నికి ఆహుతైన ఈతవనం
## ఘటన స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, మే 20 (నినాదం)



కోరుట్ల మండలం సంగెం కల్లూరు గ్రామాల్లో అగ్నికి ఆహుతైన ఈత వనాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘటన స్థలాన్ని సందర్శించారు. బుధవారం కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, స్థానిక నాయకులు ముంజ రాజాగౌడ్, గౌడ సంఘ నేతలతో కలిసి సంఘటన స్థలాన్ని కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వల్ల ఈత వనం దగ్ధమవడం బాధాకరమైన విషయమని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల నాయకులు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.. వృద్ధుడు మృతి

పెబ్బేరు, మే 20 (నినాదం):

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన కోట వెంకట సాయి తన తండ్రి కోట వీరనారాయణ (67)తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి వైద్య చికిత్స నిమిత్తం కారులో హైదరాబాద్‌కు బయలుదేరాడు. ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో రంగాపురం బైపాస్ సమీపంలోని శ్రీకృష్ణ డెలికేసి హోటల్ వద్దకు చేరుకున్న సమయంలో ముందుగా వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును కుడివైపునకు మళ్లించినట్లు సమాచారం. దీంతో వెనకాల వస్తున్న కారు అదుపుతప్పి బస్సును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కోట వీరనారాయణ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే కారులో వెనుక సీట్లో కూర్చున్న ఫిర్యాదిదారుడి అల్లుడు రాంచరణ్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఫిర్యాదిదారుడు కోట వెంకట సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్ ఒక్క ప్రకటనలో తెలిపారు.




# డిష్ టీవి సూపర్ స్టార్ట్ ప్యాక్ డైరెక్ట్ టు హోమ్ సర్వీస్ ప్రొవైడర్

హైదరాబాద్ బ్యూరో మే 19 ( నినాదం )

నెలకు 149 రూపాయలకే ప్రాంతీయ భాషా ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. దక్షిణాది రాష్ట్రాల్లోని వినియోగదారుల కోసం ప్రత్యేకంగా అతి తక్కువ బడ్జెట్ లో ఈ ప్యాకేజీని తీసుకువచ్చినట్లు డిష్ టీవీ ఇండియా సీఈఓ మనోజ్ దోభాల్ తెలిపారు. ఈ ప్యాకేజీలో 30కి పైగా తెలుగు ఛానెల్స్ తో పాటు స్పోర్ట్స్ ఆల్వేస్ ఆన్ అనే ఫీచర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నాలుగు సంవత్సరాలు ఎలాంటి రీ ఛార్జ్ చేసుకోకున్నా స్పోర్ట్స్ ఛానెల్స్ ను వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. డిష్ టీవీ స్మార్ట్ టీవీ విభాగంలోకి ప్రవేశించిందని.... భారత మార్కెట్లో కొత్త వి వై జడ్ సిరీస్ స్మార్ట్ టీవీని లాంచ్ చేసినట్లు మనోజ్ తెలిపారు . ఈ సిరీస్‌లోని అన్ని మోడళ్లు డి టీ హెచ్ , ఓ టీ టీ కంటెంట్ రెండింటినీ అందిస్తాయన్నారు.

# విద్యా, వైద్య రంగాలపై రేవంత్ రెడ్డి సర్కార్ వివక్ష

## స్థలాల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యం: మాజీ మంత్రి జీవన్ రెడ్డి ధ్వజం

జగిత్యాల ప్రతినిధి మే 20 నినాదం

రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెడ్పీ మాజీ ఛైర్పర్సన్ దావ వసంత, లోక బాపురెడ్డి, ప్రియాంక ప్రవీణ్, మున్నా, వెంకటేశ్వర రావులతో కలిసి ఆయన మాట్లాడారు.

**కేసీఆర్ హయాంలో విద్యా విప్లవం.. నేడు నిలిచిపోయిన ప్రగతి**

బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గత కేసీఆర్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.

గురుకులాల విస్తరణ: తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో కేవలం 296 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటే, కేసీఆర్ హయాంలో వాటిని 613కు పెంచి, అన్ని వర్గాల పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించారని తెలిపారు.

వైద్య రంగంలో ముందడుగు: ప్రతి జిల్లా కేంద్రంలో ఒక మెడికల్ కాలేజీతో పాటు అనుబంధ ఆసుపత్రులను మంజూరు చేయడమే కాకుండా, హైదరాబాద్‌కు నాలుగు వైపులా నాలుగు ప్రతిష్ఠాత్మక 'టిమ్స్' ఆసుపత్రులను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, సీఎం రేవంత్ రెడ్డికి కనీసం ఆయా రెసిడెన్షియల్ పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలనే ఆలోచన కూడా లేకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన కనీస బాధ్యత సీఎంపై ఉందన్నారు.



**జగిత్యాలపై సీఎం వివక్ష.. చల్గల్‌లో స్థలాల తగ్గింపుపై ఆగ్రహం**

జగిత్యాల జిల్లా అభివృద్ధి పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

కేంద్రీయ విద్యాలయం: చల్గల్‌లో కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాలు అవసరమైతే కేవలం 2 ఎకరాలు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు.

యంగ్ ఇండియా స్కూల్ కు కనీసం 20 ఎకరాలు అవసరమని జిల్లా కలెక్టర్, స్థానిక మంత్రి కోరినప్పటికీ.. కేవలం 10 ఎకరాలకే ఎలా పరిమితం చేస్తారని నిలదీశారు.

"ప్రభుత్వమే ఇక్కడి ఎమ్మెల్యే కనుసన్నల్లో నడుస్తుండగా.. స్థలం ఎందుకు కుదించారు? అస్మదీయుల కోసం భూములు దాస్తున్నారా? అసలు ఇక్కడ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా లేదా? స్థలాన్ని 20 ఎకరాల నుంచి 10 ఎకరాలకు కుదించినందుకా ఎమ్మెల్యేకు పాలాభిషేకాలు చేస్తున్నారు?" అని ప్రశ్నించారు.

ఉద్యానవన యూనివర్సిటీని మంజూరు చేయాలని, చల్గల్‌లో స్థల కొరత లేదని.. వ్యవసాయ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయానికి స్థలాలు కేటాయించినా ఇంకా 50 ఎకరాల వ్యవసాయ పరిశోధన భూమి మిగిలి ఉంటుందని తెలిపారు. జగిత్యాల ప్రాంతానికి ఎంతో అవసరమైన ఉద్యానవన యూనివర్సిటీని చల్గల్‌లో మంజూరు చేయాలని బీఆర్ఎస్ మరియు రైతుల పక్షాన డిమాండ్ చేశారు. స్థానిక మంత్రి లక్ష్మణ్ కుమార్ వెంటనే చొరవ తీసుకుని యంగ్ ఇండియా స్కూల్‌కు 20 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాల స్థలాన్ని కేటాయించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

"నా మీద కోపం ఉంటే పర్వాలేదు.. కానీ ప్రజల హక్కుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు" అని జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**'యంగ్ ఇండియా' వెనుక కాంట్రాక్ట్ కుట్రలు? విధివిధానాలు ఏవి?**

గతంలో విజయవంతంగా నడుస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించకుండా, వాటిని నిర్వీర్యం చేసేందుకే ప్రభుత్వం 'యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్' అనే కొత్త తెరపైకి తెచ్చిందని జీవన్ రెడ్డి ఆరోపించారు.

"పాత స్కూళ్లకు అదనంగా వీటిని ఏర్పాటు చేస్తున్నారా? లేక పాత వాటిని మూసేస్తారా? అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వడం లేదు. గత స్కూళ్లకు వసతులు కల్పిస్తే ఎక్కడ కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందోననే కుట్రతోనే నిధులు ఆపేసారు. శాశ్వత భవనాలు నిర్మించకపోవడంపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు ఉన్నాయి."

ఒక్కో పాఠశాల నిర్మాణానికి రూ. 200 కోట్ల చొప్పున మొత్తం రూ. 20 వేల కోట్లు వెచ్చిస్తున్నాయని, స్థానికంగా నిర్మించకుండా సీఎం తన కనుసన్నల్లో కాంట్రాక్ట్ పనులు ఇప్పించుకునేందుకే ఈ జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులు కొత్త కొలువులు వస్తాయని ఆశ పడుతుంటే.. యంగ్ ఇండియా స్కూల్స్ విధివిధానాలు ఏంటి? బోధనా నియామకాలు ఎలా చేస్తారు? అనే విషయాలను ప్రభుత్వం ఎందుకు వెల్లడించడం లేదని ప్రశ్నించారు.



# ఓటిటిలోకి సతీ లీలావతి

మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా, 'భీమిలి కబడ్డీ జట్టు'వంటి చిత్రాల ఫేమ్ డైరెక్టర్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో, థియేట్రికల్ రన్ చాలా త్వరగానే ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఎవరూ ఊహించని విధంగా కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఈ సినిమాను ఓటీటీ వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్‌లోకి తీసుకువచ్చింది. మెగా ఫ్యామిలీకి చెందిన ఒక నటి నటించిన సినిమా ఇంత తక్కువసమయంలో ఓటీటీ బాట పట్టడం టాలీవుడ్‌లో ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు 'సన్ నెక్స్ట్ తో పాటు జియో హాట్‌స్టార్‌లు ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా, మే 20 నుంచే తెలుగుతో పాటు తమిళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే కథలో లీలావతి (లావణ్య త్రిపాఠి) ఒక స్టార్ డైరెక్టర్. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల గొడవల వల్ల కొన్ని మానసిక భయాలతో పెరుగుతున్న ఆమెకు సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) అండగా నిలబడి ఆ భయాల నుండి బయటపడేస్తాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటారు. అయితే పెళ్లైన మూడేళ్ల తర్వాత, తాను వేరే అమ్మాయి (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో ఉన్నానని, తనకు విడాకులు కావాలని రామ్ సేతు భార్యను కోరతాడు. దీంతో షాకకుగురైన లీలావతి భర్తను ఇంట్లోనే బంధిస్తుంది. ఆ తర్వాత వారి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి, అసలు సేతు బ్యాకగ్రౌండ్ ఏంటి, చివరికి ఈ జంట ఎలా ఒకటయ్యారు అనేదే ఈ సినిమా ముఖ్య కథాంశం.

NINADAM CINEMA

# డ్రాగన్ గ్లింప్స్ రిలీజ్

దర్శకుడు ప్రశాంత్ నీల్, తారక్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట టైటిల్‌ను చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు కానుకగా ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. మే 19 అర్ధరాత్రి తారక బర్త్‌డేకి కొన్ని నిమిషాల ముందే విడుదలైన ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.ప్రశాంత్ నీల్ తన మార్క్ డార్క్ థీమ్‌తో ఏకంగా 4 నిమిషాల 28 సెకండ్ల నిడివితో ఒక భారీ విజువల్ వండర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ గ్లింప్స్ వీడియో 1967 నాటి అంతర్జాతీయ ఓపియం బ్యాకడ్రాప్‌లో, గోల్డెన్ ట్రయాంగిల్ నేపథ్యంలో సాగే ఒక క్రూరమైన, హింసాత్మకమైన చీకటి ప్రపంచాన్ని కళ్లకు కట్టింది. ఇందులో హీరోయిన్ రుక్మిణి వసంత్ వాయిస్ ఓవర్‌తో కథా నేపథ్యాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేస్తూ చివరగా అసలైన 'డెవిల్'ను ఎంట్రీ చేయించారు. అఫ్ఘాన్ ట్రేడింగ్ కంపెనీకి 'చీఫ్ అసస్సిన్' (ప్రధాన హంతకుడు) అయిన 'లూగర్'అనే అత్యంత భయంకరమైన పాత్రలో ఎన్టీఆర్ లుక మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఈ గ్లింప్స్‌లో ఎన్టీఆర్ రఫ్ అండ్ లీన్ లుక, గంభీరమైన కళ్లు అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఒక సీన్‌లో శవాల దిబ్బపై నిలబడి ఎన్టీఆర్ చెప్పే డైలాగ్ థియేటర్లలో విసిల్



వర్షీగా నిలవడం ఖాయం. 'దేవుడు నాకో గొప్ప వరం ఇచ్చాడు.. ట్రిగ్గర్ నొక్కగానే మర్చిపోవడం' అంటూ తారక బేస్ వాయిస్‌తో చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ప్రశాంత్ నీల్ సృష్టించిన ఈ సరికొత్త ప్రపంచంలో ఎన్టీఆర్ క్యారెక్టరైజేషన్ మునుపెన్నడూ చూడని విధంగా, ఒక ఊరమాస్ బీస్ట్ మోడ్లో ఉంది. ఈ భారీ యాక్షన్ డ్రామాలో బాలీవుడ్ ఎవర్ గ్రీన్ స్టార్ అనిల్ కపూర్ ఇండియన్ నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్'గా ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తుండగా, బిజు మీనన్, ఖుష్బూ సుందర్, అశుతోష్ రాణా, గురు సోమసుందరం, రాజీవ్ కనకాల వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రవి బస్రూర్ అందించిన బ్యాకగ్రౌండ్ స్కోర్ మరియు భువన్ గౌడ విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

# ఆసుపత్రిలో చేరిన అమితాబ్...
## క్షేమంగా ఉన్నానంటూ పోస్ట్



బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ ఆరోగ్య పరిస్థితిపై వస్తున్న ఊహాగానాలకు తెరపడింది. ఆయన ముంబయిలోని నానావతి ఆసుపత్రిలో చేరారనే వార్తలపై సన్నిహిత వర్గాలు స్పందించాయి. మే 16 శనివారం అమితాబ్ ఆసుపత్రికి వెళ్లిన మాట వాస్తవమేనని అది కేవలం రొటీన్ చెకప్ కోసమేనని స్పష్టంచేశాయి. పరీక్షలు పూర్తయిన అనంతరం ఆయనను డిశ్చార్జ్ చేశారని తెలిపాయి. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం బాగుందని వైద్య వర్గాలు తెలిపాయి. మరోవైపు తన ఆరోగ్యంపై ఆందోళన చెందుతోన్న అభిమానులను ఉద్దేశించి బిగ్‌బీ తన బ్లాగ్‌లో పోస్ట్ పెట్టారు. క్షేమంగా ఉన్నట్లు తెలిపిన ఆయన 'ప్రేమ, ప్రార్థనలు.. ఇంకా మరెన్నో..'' అని నోట్ పెట్టారు.



# బాలకృష్ణ మూవీలో మంచు మనోజ్

'వీర సింహారెడ్డి' వంటి బ్లాకబేస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటుడు మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్న దర్శకుడు, మనోజ్ పోషించబోయే పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, థియేటర్లలో ఆ మ్యాజికనూ ప్రేక్షకులు ఎప్పుడు చూస్తారా అని తాను ఎంతగానో ఎదురు చూస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఈ సినిమాలో మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. గతంలో 'ఊ..కొడతారా ఉలిక్కిపడతారా' చిత్రంలో కలిసి నటించిన బాలకృష్ణ, మంచు మనోజ్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ భారీ బ్జడెట్ మూవీలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. ఇందులో బాలయ్య సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జైసింహా' వంటి ఘన విజయాల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న నాలుగో చిత్రం ఇది కావడంతో ఈ జంట మరోసారి బాక్సాఫీస్ వద్ద మేజిక రిపీట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. వృద్ధి సినిమాస్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

# దురంధర్-2పై హైకోర్టులో వ్యాజ్యం



బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించిన 'ధురంధర్ 2' కు ఇప్పుడు ఓ చిక్కు ఎదురైంది. ఈ సినిమాలో సాయుధ దళాల కార్యకలాపాల వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. సశస్త్ర సీమా బల్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీపక కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఆ సినిమా కల్పిత కథ కావచ్చని, కానీ భద్రతాదళ సిబ్బంది లేవనెత్తిన ఆందోళనలనూ విస్మరించలేమని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ని ఆదేశించింది. ఈ సినిమా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై, రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో ఇప్పటికే 'నెట్‌ప్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. భారత్‌లో జూన్ 5 నుంచి ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. జూన్ 4న రాత్రి 7గంటలకు డిజిటల్ ప్రీమియర్ ఉండనుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787